PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 110 | విజయవాడ, మంగళవారం 21 నవంబర్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 21 November 2023 | Rs

ఉత్తర కాశీలో సహాయక చర్యలు ముమ్మరం చేయండి

- సిపిఎం పొలిట్‌బ్యూరో విజ్ఞప్తి

లోపలి పేజీలో..




సూర్యకుమార్ యాదవ్‌కు పగ్గాలు

- ఆసీస్‌తో ఐదు టి20లకు జట్టును ప్రకటించిన బిసిసిఐ
- 23న విశాఖలో తొలి మ్యాచ్

లోపలి పేజీలో..

బాబుకు భారీ ఊరట



- 'స్కిల్'కేసులో పూర్తి స్థాయి బెయిల్
- సిఐడి ఆరోపణలకు ఆధారాల్లేవు
- ప్రధాన కేసు జోలికి వెళ్లడం లేదు
- తుది తీర్పు ఎసిబి కోర్టు ఇవ్వాలి
- బెయిల్ ఉత్తర్వుల్లో హైకోర్టు

ప్రజాశక్తి- అమరావతి

స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణంలో నిందితుడైన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పూర్తి స్థాయి బెయిల్‌ను హైకోర్టు సోమవారం మంజూరు చేసింది. ఈ మేరకు జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు ఈ నెల 16న హైకోర్టు తీర్పు రిజర్వు చేసిన సంగతి తెలిసిందే. బెయిల్ మంజూరు చేయాలన్న అనుబంధ పిటిషన్‌పై సోమవారం తామిచ్చిన తీర్పులో కేసు పూర్వాపరాల్లోకి వెళ్లడం లేదని న్యాయమూర్తి పేర్కొన్నారు. గతంలో కంటికి శస్త్ర చికిత్స నిమిత్తం మధ్యంతర బెయిల్ పొందిన చంద్రబాబుకు ఈ సారి పూర్తి స్థాయి బెయిల్ లభించింది. మధ్యంతర బెయిల్ సందర్భంగా జారీ చేసిన బెయిల్ బాండ్ ఆధారంగా ఆయనను విడుదల చేయాలని న్యాయమూర్తి ఆదేశాల్లో పేర్కొన్నారు. గతంలోని షరతులను కూడా సడలించారు. సడలింపు ఉత్తర్వులు ఈ నెల 29 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పింది. వైద్య నివేదికలను ఈ 7 నుంచి 28వ తేదీ లోపు రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌కు కాకుండా విజయవాడ ఎసిబి కోర్టులో నివేదించాలని ఆదేశించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో చంద్రబాబుకు బెయిల్ ఇచ్చేందుకు ఎసిబి ప్రత్యేక కోర్టు బెయిల్ నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

'2021లో కేసు నమోదుకు ముందే సిఐబి 140 మందికి పైగా సాక్ష్యులను విచారించింది. 4 వేల పేజీల పత్రాలను సేకరించింది. చంద్రబాబు పిఎ పెండ్యాల శ్రీనివాస్ సిఐడి ఎదుట హాజరుకాలేదనే కారణం పిటిషనర్ బెయిల్ మంజూరుకు అడ్డంకి కాబోదు. మధ్యంత బెయిల్ ఉత్తర్వుల తర్వాత పిటిషనర్ సాక్షులను ప్రభావితం చేశారనే అభియోగాలు కూడా సిఐడి చేయలేదు. సాక్ష్యాలను తారుమారు చేసినట్లు కూడా ఆరోపించలేదు. దర్యాప్తును అడ్డుకున్నట్లుగా కూడా సిఐడి వాదించలేదు. ఈ పరిస్థితుల్లో పిటిషనర్ చంద్రబాబు పూర్తి స్థాయి బెయిల్ మంజూరు చేస్తున్నాం' అని ఉత్తర్వుల్లో ధర్మాసనం పేర్కొంది.

'బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా పూర్తిస్థాయి సాక్ష్యాన్ని పరిశీలించాల్సిన అవసరం లేదు. ఆరోపణలకు ప్రాథమిక ఆధారాలున్నాయా లేదా అన్నది మాత్రమే చూడాలి. మళ్లించిన రూ.370 కోట్లను చంద్రబాబు నగదు రూపంలో తీసుకున్నారనేందుకు ఎలాంటి ఆధారాలను చూపలేదు. 2014 జూన్ 1 నుంచి .2018 డిసెంబర్ 31 వరకు బ్యాంకు ఖాతాల లావాదేవీల వివరాలను బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్‌ల నుంచి తీసుకున్నట్లు సీఐడీ చెప్పింది. ఈ దశలో నిధులు తిరిగి తెలుగుదేశం బ్యాంకు ఖాతాలకు చేరాయని తుది నిర్ణయానికి రాలేం. నిధుల మళ్లింపు విషయంలో సిఐడి. ప్రాథమిక ఆధారాలను సమర్పించలేదు. సీమెన్స్‌కు చెందిన సుమన్ బోస్, డిజైన్ టెకు చెందిన ఖన్వీల్కర్ మధ్య వాట్సాప్, ఎస్ఎంఎస్ మెసేజ్‌ల్లో మిగతా 7లో

ఇంకా చాలా కేసులు ఉన్నాయి

- బెయిల్ వస్తే నిర్దోషి కాదు
- సజ్జల రామకృష్ణారెడ్డి

లోపలి పేజీలో..



మూడేళ్లుగా ఏం చేస్తున్నారు?

- తమిళనాడు గవర్నర్ రవికి సుప్రీంకోర్టు సూటి ప్రశ్న

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా మూడేళ్లుగా ఏం చేస్తున్నారని తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిని సుప్రీంకోర్టు సూటిగా ప్రశ్నించింది. బిల్లులను ఉద్దేశపూర్వకంగానే గవర్నర్లు తొక్కిపడుతున్నారని తమిళనాడు, కేరళ, పంజాబ్ ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశాయి. పంజాబ్ పిటిషన్‌పై గత వారం విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం సోమవారం తమిళనాడు, కేరళ పిటిషన్లపై విచారణ ప్రారంభించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం తమిళనాడు గవర్నరు తీరుపై సీరియస్ అయింది. 2020లో అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లులను ఎటూ తేల్చకుండా మూడేళ్లుగా ఎందుకు తొక్కిపట్టారని నిలదీసింది. నవంబర్ 10న నోటీసు జారీ చేసిన తర్వాతే, పది బిల్లులను తమిళనాడు గవర్నరు ఈ నెల 13న వెనక్కి పంపడాన్ని ధర్మాసనం ప్రస్తావిస్తూ,, నవంబర్ 10న తాము ఘాటుగా మందలించిన తరువాతే గవర్నరు ఈ పని చేశారు. ప్రభుత్వాలు సుప్రీంకోర్టును ఆశ్రయించేవరకు ఆయన ఎందుకు స్పందించరు?" అని అటార్నీ జనరల్ (ఎజి) ఆర్. వెంకటరమణిని ఉద్దేశంచి సిజెఐ డివై చంద్రచూడ్ ప్రశ్నించారు.దీనికి ఎజి వెంకటరమణి స్పందిస్తూ... రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో వైస్ ఛాన్సలర్ల నియామకానికి సంబంధించి గవర్నర్ అధికారాల ఉపసంహరణ బిల్లులకు సంబంధించినవి మాత్రమే వివాదం అని, ఇది ఒక ముఖ్యమైన అంశం కాబట్టి, కొంత మిగతా 2లో

బాధ్యత కేంద్రానిదే

విభజన హామీలపై సమీక్షలో సిఎం • నేడు కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన సమావేశం



క్యాంపు ఆఫీసులో అధికారులతో మాట్లాడుతున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. విభజన హామీల పురోగతిపై మంగళవారం కేంద్ర హోం మంత్రిత్వశాఖ కార్యదర్శి నేతృత్వంలో సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో క్యాంపు కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, పదేళ్లు కావొస్తున్నా ఇప్పటికీ అనేక అంశాలు పెండింగ్‌లోనే ఉన్నాయనీ తెలిపారు. అప్పుల్లో ఎపికి 58 శాతం, తెలంగాణాకు 42 శాతం కేటాయించారని రెవెన్యూ పరంగా చూస్తే 58 శాతం తెలంగాణాకు, 42 శాతం ఎపికి వచ్చిందని పేర్కొన్నారు. పరిస్థితి ఇలా ఉంటే ఆదాయాలు ఎలా పెరుగుతాయని అన్నారు. పోలవరం, ప్రత్యేక హోదా అంశాలపై సమావేశంలో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. విభజన వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే ఉద్దేశంతోనే హామీలు ఇచ్చారని, పారిశ్రామిక, రోడ్డు రవాణా, విద్యా సంస్థల పరంగా అన్ని రకాల సదుపాయాలూ కోల్పోయాని తెలిపారు. దీన్ని సర్దుబాటు చేస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు హామీ ఇచ్చారని, అయితే అమలు కాలేదని అన్నారు. అధికార వికేంద్రీకరణలో భాగంగా మూడు రాజధానులు ప్రకటించామని, వాటిల్లో రవాణా సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్రంపై ఉందని తెలిపారు. దీనికి కేంద్రం నుండి సమగ్ర సహకారం, సహాయం అవసరం ఉందని, దీనిపై కేంద్రాన్ని గట్టిగా కోరాలని తెలిపారు. సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీలు ప్లాంటు ఖచ్చితంగా వచ్చేలా చూడాలని కోరారు. స్టీలు ప్లాంటుకు సమీప ప్రాంతంలో ఎన్ఎండిసి గనుల కేటాయింపు చేసేలా చూడాలని, దీనివల్ల ఫ్యాక్టరీ నిర్మాణానికి మార్గం సులభమవుతుందని తెలిపారు. విశాఖపట్నం నుండి కర్నూలు మీదుగా రాయలసీమకు హైస్పీడు రైలు కారిడార్‌ను కోరాలని సూచించారు. దీనివల్ల మూడు ప్రాంతాల మధ్య రాకపోకలు అత్యంత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. వైజాగ్, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయికి పెంచుతామన్నారని, దానికి అవసరమైన సదుపాయాలు కల్పించలేదని పేర్కొన్నారు. విశాఖలో నేవీ కార్యకలాపాల వల్ల పౌరవిమానయానానికి తీవ్ర ఇబ్బంది ఏర్పడిందని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు కనెక్టివిటీ ముఖ్యమని, దీనికి రహదారి ఏర్పాటుకు కేంద్రం ఇతోధికంగా సాయం అందించాల్సి ఉందని తెలిపారు. ఎయిర్‌పోర్టుల భూసేకరణ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సి వస్తోందని తెలిపారు. విశాఖ మెట్రో రైలు అంశాన్ని కొలిక్కి తీసుకురావాలని, ప్రైవేటు డెవలపర్ 60 శాతం భరిస్తున్నందున భూసేకరణ మినహా 40 శాతం కేంద్రం భరించేలా గట్టిగా ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విస్తరిస్తున్న దాడులు

- గాజాలోని ఇండోనేషియన్ ఆస్పత్రిపైనా దాడి
- 12మంది మృతి

లోపలి పేజీల్లో..



ఐదు రాష్ట్రాల్లో రూ.1,760 కోట్ల డ్రగ్స్, నగదు, మద్యం స్వాధీనం

- గత ఎన్నికల కంటే ఏడు రెట్లు పెరుగుదల
- కేంద్ర ఎన్నికల సంఘం

ఫిషింగ్ హార్బర్‌లో భారీ అగ్నిప్రమాదం



ఫిషింగ్ హార్బర్‌లో నిప్పు అంటుకొని దగ్ధమవుతున్న బోట్లు

- 36 బోట్లు పూర్తిగా, 9 పాక్షికంగా దగ్ధం
- సుమారు రూ.15 కోట్లు ఆస్తి నష్టం
- 80 శాతం నష్టపరిహారం : సిఎం ఆదేశం

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖ), గ్రేటర్ విశాఖ బ్యూరో, అమరావతి బ్యూరో

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 36 బోట్లు పూర్తిగా, తొమ్మిది బోట్లు పాక్షికంగా దగ్ధమయ్యాయి. వీటిలో మెకనైజ్డ్ బోట్లు కూడా ఉన్నాయి. ఒక బోటుకు నిప్పు అంటుకుని పక్కపక్కనే ఉన్న బోట్లుకు అగ్ని కీలలు వేగంగా వ్యాపించడంతో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సమయంలో గాలులు అధికంగా వేయడం, వేలాది లీటర్ల డీజిల్, గ్యాస్ సిలిండర్లు బోట్లలో ఉండడంతో ప్రమాదం తీవ్రత అధికంగా ఉంది. పెద్ద ఎత్తున పేలుళ్లు సంభవించాయి. హఠాత్తు ఘటనతో మత్స్యకారులు హడలిపోయారు. వారు హుటాహుటిన తరలివచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. అగ్నిమాపక అధికారులు, నేవీ సిబ్బంది ఐఎన్ఎస్ సహారా షిప్ ద్వారా నీళ్లుజల్లి త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టడంతో ఉదయం ఆరు గంటలకు మంటలు అదుపులోకి వచ్చాయి. ఈ ప్రమాదంలో మొత్తం రూ.15 కోట్ల మేర ఆస్తి నష్టం జరిగిందని, ఒక్కో బోటు ఖరీదు రూ.40 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు.. ఘటనా స్థలాన్ని పరిశీలించిన నగర పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని, తక్కువ స్థలంలో ఎక్కువ బోట్లు ఉండడం వల్లే ప్రమాదం భారీగా జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంపై సోమవారం సమీక్ష జరిపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బోటు ఖరీదులో 80 శాతం నష్టపరిహారంగా చెల్లించాలని అధికారులను ఆదేశించారు. సంఘటనా స్థలాన్ని సందర్శించిన మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు రెండు మూడు రోజుల్లో పరిహారం ఇచ్చే ఏర్పాటు చేస్తామని చెప్పారు. సంఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు.

మత్స్యకారుల ఆందోళన

తీవ్రంగా నష్టపోయిన తమను ఆదుకోవాలని కోరుతూ ఫిషింగ్ హార్బర్ వద్ద మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇక్కడికి స్వయంగా వచ్చి పరిస్థితిని పరిశీలించి న్యాయం మిగతా 7లో

ఆడిటోరియం స్లాబ్ కూలి ఇద్దరు కార్మికులు మృతి

- పది మందికి గాయాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇండోర్ స్టేడియంలో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం కుప్పకూలి ఇద్దరు కార్మికులు మృతి చెందారు. మరో పదిమంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో సోమవారం జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..మొయినాబాద్ మండలం సురంగల్ రెవెన్యూ పరిధిలోని ఫైర్‌ఫాక్స్ టెన్నిస్ స్టేడియంలో ఆడిటోరియం నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణంలో బీహార్, కలకత్తాకు చెందిన 12 మంది కూలీలు పనిచేస్తున్నారు. పనిచేసే క్రమంలో ప్రమాదవశాత్తు ఆడిటోరియం పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో కార్మికులు బాబ్లూ(35), సునీల్(30) అక్కడికక్కడే మృతిచెందారు. 12 మంది శిథిలాల కింద ఇరుక్కుపోయారు. పోలీసులు, రెస్క్యూ టీం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీశారు. శిథిలాల్లో చిక్కుకున్న పది మంది కార్మికులను బయటకు తీసి ఆస్పత్రులకు తరలించారు. మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ రంగా తెలిపారు.

'బీచ్‌శాండ్' వెనుక కేంద్రం!

- ఏడాది క్రితమే అదాని సంస్థల ఏర్పాటు
- ఇప్పటికే ఆప్‌షోర్ మైనింగ్ ప్రైవేటుకు అప్పగింత
- ఎంఎండిఆర్ చట్టంలో పలు సవరణలు

న్యూఢిల్లీ : రాష్ట్రంలోని బీచ్‌శాండ్ మైనింగ్‌ను అదాని గ్రూపు సంస్థలకు అప్పగించడానికి జరుగుతున్న ప్రయత్నాల వెనుక కేంద్ర ప్రభుత్వ ప్రమేయం కూడా ఉన్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం బీచ్‌శాండ్ మైనింగ్‌లో ప్రైవేటు రంగానికి అనుమతించే దిశలో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా ఒకటి. రెండేళ్ల నుండే అడుగులు వేస్తోంది. దానిలో భాగంగా ఆఫ్‌షోర్ మైనింగ్‌లో ప్రైవేటు రంగానికి అనుమతించింది. దీనికోసం మైన్స్ అండ్ మినరల్స్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్)చట్టం -ఎంఎండిఆర్‌ఎలో సవరణ చేసింది. బీచ్‌శాండ్ నిర్వచనాన్ని మార్చడం ద్వారా సాధ్యమైనన్ని ఎక్కువ ఖనిజాలను 'అణు మూలకాల' జాబితా నుండి తొలగించడానికి కసరత్తు చేస్తోంది. ఈ ఆర్థికసంవత్సరాంతంలోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందని భావిస్తున్నారు. కేంద్రం నుండి ఇంత స్పష్టమైన సంకేతాలు ఉన్నాయి కాబట్టే అదానీ గ్రూపు బీచ్‌శాండ్ మైనింగ్ లక్ష్యంగా రెండు సంస్థలను ఏర్పాటు చేసింది. వీటిని ఏర్పాటు చేసి కూడా సంవత్సరం దాటి పోయింది, వీటిలో ఒకటి ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా ఏర్పాటుకాగా, మరోకటి ఒడిషాలో ఏర్పాటు చేశారు.ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో కూడా చర్చలు జరుపుతున్నారు. గత ఏడాది ఏప్రిల్ 14, 27 తేదీల్లో ముంబాయిలోని బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ)కి బీచ్‌శాండ్ మైనింగ్‌కోసం రెండు సంస్థలను ఏర్పాటు చేస్తున్నటుఅ అదాని గ్రూపు లేఖ రాసింది. 'అలువైల్' పేరుతో ఆంధ్రప్రదేశ్‌లోనూ, పూరి నేచురల్ రిసోర్సెస్ లిమిటెడ్ పేరుతో ఒడిషాలోనూ బీచ్‌శాండ్ మైనింగ్ కోసం సంస్థలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపింది. 'ఈ సంస్థలు బీచ్‌శాండ్‌ను ప్రాసెస్‌చేసి మినరల్స్‌ను తయారుచేస్తాయి. వీటిలో ముఖ్యమైనది టైటానియం డైయాక్సైడ్ (TiO_2) ' అని లేఖలో స్పష్టం చేసింది. దీని గురించి, బీచ్‌శాండ్‌పై కేంద్ర ప్రభుత్వ వైఖరి గురించి అప్పట్లోనే మీడియాలో కథనాలు వచ్చాయి. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే బీచ్‌శాండ్ కంపెనీల ఏర్పాటు గురించి అదాని గ్రూపు బిఎస్ఇకి సమాచారం ఇచ్చిన సరిగ్గా నెలరోజులకు బీచ్‌శాండ్ మైనింగ్‌లో ప్రైవేటు రంగాన్ని నిషేదిస్తూ 2019 ఫిబ్రవరిలో చేసిన చట్టసవరణపై తన వైఖరిని మోడీ ప్రభుత్వం మార్చుకుంది. మే 25వ తేదిన విడుదల చేసిన ముసాయిదాలో ప్రైవేటు మిగతా 2లో



విజయనగరం కలెక్టరేట్ వద్ద మున్సిపల్ కార్మికుల నిరసన దీక్షలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ

సమస్యలపై నిర్లక్ష్యం తగదు

- హామీలు అమలు చేయాల్సిందే
- పలు జిల్లాల్లో మున్సిపల్ కార్మికుల నిరసన దీక్షలు, ర్యాలీ, ధర్నా

ప్రజాశక్తి- యంత్రాంగం

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మున్సిపల్ కార్మికులు సోమవారం నిరసన దీక్షల, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ (ఆప్కాస్) కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు, ఆ తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం మిగతా 2లో

ఎస్ఎస్ ట్యాంకులో పడి ఇద్దరు చిన్నారుల మృతి

ప్రజాశక్తి - ఆదోని రూరల్

సమ్మర్ స్టోరేజ్ (ఎస్ఎస్) ట్యాంకులో నీరు తాగేందుకు వెళ్లిన ఇద్దరు చిన్నారులు ప్రమాదవశాత్తు కాలుజారి పడి మృతి చెందారు. ఈ సంఘటన కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దహరివాణం గ్రామానికి చెందిన తుకారాం, పార్వతి దంపతుల కుమారుడు మంజునాథ (11) ఐదవ తరగతి, అబ్బాస్, ఆషాల దంపతుల కుమారుడు అలీ అక్బర్ (10) నాల్గవ తరగతి చదువుతున్నారు.

వీరిద్దరూ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. సోమవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన అనంతరం నీళ్లు తాగేందుకని స్కూలు నుంచి ఇద్దరూ బయటకు వచ్చారు. గ్రామ సమీపంలోని ఎస్ఎస్ ట్యాంకులో నీళ్లు తాగేందుకు వెళ్లి కాలు జారి అందులో పడిపోయారు. స్థానికులు గమనించి ట్యాంకులోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. ఇద్దరు చిన్నారులను ఒడ్డుకు చేర్చి, ఆదోని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే చిన్నారులు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

పత్తి రైతు చిత్తు

- కేంద్ర ప్రభుత్వ నిర్వాకంతో ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి
- మద్దతు ధర రూ.7,020, కొనుగోలు రూ.6,000
- చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంటలో దళారులు కొనుగోలు చేసిన పత్తి

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

-పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం కర్రివలసకు చెందిన రౌతు విశ్వేశ్వరరావు రెండు ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. సుమారు రూ.40 వేల వరకు పెట్టుబడి అయింది. పత్తి విక్రయించాలంటే సుమారు 25 కిలోమీటర్ల దూరంలోగల సాలూరు మార్కెట్ యార్డు పరిధిలోని కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లాలి. ఇప్పటికే అక్కడికి తీసుకెళ్లిన రైతులకు నిబంధనల పేరిట ధర తగ్గించడం లేదా వెనక్కి పంపేయడం వంటి పరిస్థితులు ఎదురవడంతో గ్రామానికి వచ్చిన వ్యాపారులకే క్వింటాలును రూ.6,300 చొప్పున పది క్వింటాళ్ల పత్తిని విశ్వేశ్వరరావు తెగనమ్ముకున్నారు. దీంతో, మొదటి దఫా ఏరివేతలోనే రూ.7,200 దోపిడీకి గురయ్యారు.

-మక్కువ, సాలూరు తదితర మండలాల్లో క్వింటాలు పత్తిని రూ.6 వేల చొప్పునే దళారులు కొనుగోలు చేశారు. దీంతో, రైతులు ఆ మేరకు నష్టపోయారు. పార్వతీపురం మన్యంతోపాటు విజయనగరం జిల్లాల్లోని రైతుల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఈ రెండు జిల్లాల్లో ఒక్కొక్క కొనుగోలు కేంద్రం చొప్పున మాత్రమే కేంద్రం ఏర్పాటు చేయడం, కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లినా కొంటారనే, మద్దతు ధర ఇస్తారనే నమ్మకం లేకపోవడంతో రైతులు ప్రయివేట్ వ్యాపారులకే పత్తిని అమ్ముకోవాల్సి వస్తోంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్వాకంతో పత్తి రైతులు దగా పడుతున్నారు. ప్రభుత్వ వైఖరి ప్రయివేటు వ్యాపారులకు వరంగా మారింది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర అమలు కావడం లేదు. దోపిడీ యథేచ్ఛగా సాగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోంది. దీంతో, పత్తి రైతులు ఈ ఏడాది కూడా అప్పుల్లో కూరుకుపోయే పరిస్థితి కనిపిస్తోంది. పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో వరి, మొక్కజొన్న తరువాత పత్తినే అధికంగా సాగు చేస్తున్నారు. ఈ ఏడాది సీజన్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పటికీ పార్వతీపురం మన్యం జిల్లాలో 17 వేల ఎకరాల్లో, విజయనగరం జిల్లాలో 3,322 ఎకరాల్లో వేశారు. చీడపీడల సమస్య పెద్దగా లేకపోవడంతో ఎకరాకు 5 నుంచి 6 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. ఈ ఏడాదైనా ఎంతోకొంత మిగులుతుందని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. గత ఏడాది ఎకరా పత్తి సాగుకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు పెట్టుబడి అయింది. ఈ ఏడాది పెరిగిన ట్రాక్టర్ అద్దెలు, విత్తనాలు, ఎరువుల ధరల వల్ల రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు పెట్టుబడి అయిందని రైతులు తెలిపారు. గతేడాది క్వింటాలు పత్తి ధర రూ.6,380 ఉండగా, ఈ ఏడాది రూ.7,020గా కేంద్రం ప్రకటించింది. పెంచిన రూ.640 మద్దతు ధర పెరిగిన పెట్టుబడికి అనుగుణంగా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వ తీవ్ర అలసత్వం ప్రదర్శించింది. పత్తి ఏరివేత మూడు దశల్లో ఉంటుంది. మొదటి దశ మిగతా 2లో

ఇంకా చాలా కేసులు ఉన్నాయి

- బెయిల్ వస్తే నిర్దోషి కాదు
- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసులో బెయిల్ వచ్చినంత మాత్రాన నిర్దోషికాదని, ఆయనపై మద్యం, ఫైబర్‌నెట్, ఇసుక, ఇన్నర్ రింగ్ రోడ్డు, అసైన్‌మెంట్ భూముల కేసులు వున్నాయని ఈ కేసులను ఎదుర్కోవాలనే అంశాన్ని తెలుగుదేశం మర్చిపోవద్దని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్కిల్ కేసులో చంద్రబాబునాయుడుకు బెయిల్ రాగానే తెలుగుదేశం తమ నాయకుడు తప్పు చేయలేనందునే బెయిల్ వచ్చిందని హడావుడి చేస్తోందని విమర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఎలా జరిగిందో ఆధారాలను సిఐడి తరుపు లాయర్లు కోర్టుకు నివేదించారని అన్నారు. ప్రజల సొమ్మును షెల్ కంపెనీల పేరుతో దోచేశారని కేంద్ర ప్రభుత్వానికి చెందిన సంస్థలు నివేదిక ఇచ్చాయని అన్నారు. ఐటిశాఖ నోటీసులతో ఈ స్కామ్ వెలుగులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వానికి సంబందంలేని గంటా సుబ్బారావును ఐదు పదవుల్లో కూర్చోబెట్టి నిధులను కాజేసేందుకు కుట్రలు చేశారని విమర్శించారు. చంద్రబాబునాయుడు త్వరలో విజయయాత్ర చేస్తామంటున్నారని, అనారోగ్యంగా వుంటే ఎలా చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు.

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో రాష్ట్రానికి ప్రతిష్టాత్మక అవార్డులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషికి కేంద్ర, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ అవార్డుతో ప్రశంసించింది. ఈ మేరకు సోమవారం వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. 2022, 2023 సంవత్సరాలకు డయేరియా నియంత్రణా పక్షోత్సవాల ప్రచార నిర్వహణలో అత్యుత్తమ పనితీరును కనబర్చినందుకు రాష్ట్రానికి ముస్కాన్ అవార్డు కూడా లభించిందని పేర్కొంది.. ఇటీవల న్యూ ఢిల్లీలో నిర్వహించిన నవజాత శిశు సంరక్షణ వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ అవార్డులను అధికారులకు అందజేశారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె.నివాస్ అధికారులను ప్రశంసించారు. కమిషనరును కలిసిన వారిలో శిశు ఆరోగ్య విభాగం రాష్ట్ర కన్సల్టెంట్ డాక్టర్ వి.విజయ్‌కుమార్, చిలకా పాములు, డాక్టర్ రామారావు, డాక్టర్ నరేంద్ర, జ్యోతి, వినోద్‌కుమార్ ఉన్నారు.

చంద్రగిరి ఓటర్ల జాబితాలో అవకతవకలు

- టిడిపి ఎమ్మెల్సీ అశోక్ బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చంద్రగిరి నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అవకతవకలు ఉన్నాయని టిడిపి ఎమ్మెల్సీ పి.అశోక్ బాబు చెప్పారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి భయపడి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారుల తప్పిదాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి చెవిరెడ్డి అక్రమాలకు చెక్ పెడతామన్నారు. టిడిపి బిఎల్‌వోలు ఇచ్చే ఓట్ల దరఖాస్తులు బుట్టదాఖలు చేస్తూ వైసిపి బిఎల్‌వోల వివరాలను మాత్రమే అధికారులు అప్‌లోడ్ చేస్తున్నారని విమర్శించారు.

నేడు కేంద్ర ఎన్నికల సంఘానికి టిడిపి ఫిర్యాదు

కేంద్ర ఎన్నికల సంఘాన్ని(సిఇసి) టిడిపి నేతలు మంగళవారం ఢిల్లీలో కలిసి, ఫిర్యాదు చేయనున్నారు.

ప్రజల సొమ్ముతో జగన్ విలాసవంతమైన భవనాలు : నిమ్మకాయల

ప్రజల సొమ్ముతో విలాసవంతమైన భవనాలు నిర్మించుకుంటున్న జగన్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

సమానత్వం, విద్య, ఆర్థిక పురోగతి

- కులగణనపై ప్రాంతీయ సదస్సులో మంత్రి చెల్లుబోయిన
- చట్టబద్ధత కల్పించాలి : ఎమ్మెల్సీ లక్ష్మణరావు



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సామాజిక సమానత్వానికి, విద్య ఆర్థిక పురోగతికి దోహదపడుతుందని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. సంక్షేమ అభివృద్ధి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చేయడంతో పాటు భావితరాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. విజయవాడ బెంజి సర్కిల్‌లో ఓ ప్రైవేటు హోటల్‌లో సోమవారం కులగణనపై ఎన్‌టిఆర్, కృష్ణ, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల ప్రాంతీయ సదస్సు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో మంత్రి మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా 1872లో కులగణన జరిగిందన్నారు. 1931, 1941లో నిర్వహించిన కులగణన పూర్తి స్థాయిలో జరగలేదన్నారు. గతంలో ఎస్‌సి, ఎస్‌టిలకు మాత్రమే గణన జరిగిందన్నారు. కులగణను చేపట్టాలని 2021లో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపి రెండేళ్లు దాటుతున్నా ఎటువంటి నిర్ణయమూ తీసుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ఉపయోగించి నిర్వహించే కులగణన ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని తెలిపారు. దామాషా పద్ధతిలో నిర్వహించే కులగణన ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. కులగణనలో రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

చట్టబద్ధత కల్పించాలి

ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

కులగణనకు చట్టబద్ధత కల్పించాలని, కులగణన సర్వేలో వలంటీర్లను మినహాయించి సచివాలయ, రెవెన్యూ ప్రభుత్వ సిబ్బందిని ఉపయోగించుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సూచించారు. కులగణన జరిగే పది రోజుల్లో ఒక రోజు సెలవు ప్రకటించి ఆ రోజు అందరి వివరాలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి సచివాలయంలోనూ కులగణన వివరాలను ప్రకటించి అభ్యంతరాలకు అవకాశం కల్పించాలన్నారు. గ్రామాల నుంచి ఉపాధి వెతుక్కుంటూ ఇతర జిల్లాలకు, పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లిన ప్రజలను పిలిపించి వారి వివరాలనూ కులగణనలో చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కుల కార్పొరేషన్లను, కుల సంఘాల నాయకుల సహకారం తీసుకోవాలని, మతాన్ని కుల గణనలో ప్రస్తావించరాదని, ఆధార్ కార్డులతో ఇకెవైసితో ముడిపెట్టవద్దని పేర్కొన్నారు. కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ దేశ సంపదపై అందరికీ అవకాశాలు కల్పించేందుకు కులగణన చేపట్టాలన్నారు. కుల పెద్దలు, సంఘ నాయకులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాసనమండలి సభ్యులు కల్పలతా రెడ్డి మాట్లాడుతూ కుల గుణనలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇతర ఉద్యోగస్తులు తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలన్నారు. బోగస్ సర్టిఫికెట్లపై దృష్టి పెట్టాలన్నారు. వివిధ జాతులు, తెగలకు సంబంధించి ఒకటికి రెండు సార్లు పరిశీలించాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్ మాట్లాడుతూ కులగణనలో ఎటువంటి పొరబాట్లూ దొర్లకుండా జాగ్రత్తగా చేయాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ సామాజిక న్యాయం, విద్య, ఆర్థికాభివృద్ధికి కులగుణన చేయాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం రాబోవు రోజుల్లో మంచి ఫలితాలు సాధించేందుక దోహదపడుతుందన్నారు. కులగణన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషగిరి(శేషు) మాట్లాడుతూ కులగణనల కుల పెద్దల సలహాలు తీసుకోవాలన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నటరాజ్ మాట్లాడుతూ మాస్టిన్ కులాల వారిని మాదిగ, మాల కులాలతో కలపకుండా ప్రత్యేకంగా గుర్తించాలని, మోచి కులస్తులను వంశ వృక్షం తీసుకురమ్మని బాధించకుండా స్థానిక ఎస్‌సి కులాల జాబితాలో చేర్చాలని కోరారు. మత ఆధారితంగా కాకుండా కుల ఆధారంతో దళిత కులాలను గుర్తించాలని ఆయన సూచించారు. ఈసదస్సులో ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎన్‌టిఆర్, బాపట్ల జిల్లాల జాయింట్ కలెక్టర్లు డాక్టర్ పి.సంపత్‌కుమార్, సిహెచ్ శ్రీధర్‌తో పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

సత్యం గెలిచింది

- టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సత్యం గెలిచిందని, జగన్ అనే అసత్యంపై యుద్ధం మొదలవబోతోందని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు కావడంపై సోమవారం లోకేష్ స్పందించారు. జగన్ కనుసన్నల్లో వ్యవస్థల మేనేజ్‌మెంట్‌పై సత్యం గెలిచిందని తెలిపారు. చంద్రబాబు నీతి, నిజాయితీ, వ్యక్తిత్వం మరోసారి సమున్నతంగా తల ఎత్తుకుని నిలబడిందని పేర్కొన్నారు. తాను తప్పు చేయను, చేయనివ్వనని చంద్రబాబు ఎప్పుడే చెప్పేదే మరోసారి నిజమైందని తెలిపారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసు జగన్ తన వ్యవస్థల ద్వారా బనాయించిందని పేర్కొన్నారు. బెయిల్ మంజూరు సందర్భంగా హైకోర్టు చేసిన వ్యాఖ్యల ద్వారా ఇది స్పష్టమైందని పేర్కొన్నారు. తప్పుడు కుట్రలు న్యాయం ముందు బద్దలయ్యాయని పేర్కొన్నారు. కడిగిన ముత్యంలా కుట్ర కేసులన్నింటినీ చంద్రబాబు జయిస్తారని తెలిపారు. తప్పుడు కేసులు న్యాయస్థానాల ముందు నిలబడవని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు తెలిపారు. జగన్ నియంతపాలనకు చరమగీతం పాడేందుకు చంద్రబాబు త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తారని తెలిపారు. చంద్రబాబు తప్పుచేశాడనే చౌకబారు ఆరోపణలు చేసేవారికి, సిఐడి, వైసిపి ప్రభుత్వానికి హైకోర్టు చేసిన వ్యాఖ్యలు చెంపపెట్టు అని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. బెయిల్ సమయంలో కోర్టు చేసిన వ్యాఖ్యలతోనైనా సిఐడి చీఫ్ సంజయ్ సిగ్గుతో తలదించుకోవాలని పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య అన్నారు. ఈ సందర్భంగా టిడిపి కేంద్ర కార్యాలయంలో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. .ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరోసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అవినీతిని నిర్ధారించాకే దాడులు

- ఎసిబి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులు చేస్తున్న అవినీతిపై ప్రజలనుండి వచ్చే ఫిర్యాదులను అధ్యయనం చేసి అవినీతి జరిగిందని నిర్ధారించాకే దాడులు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధకశాఖ పేర్కొంది. రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ శాఖనుగాని, వ్యక్తులను గాని లక్ష్యంగా తీసుకొని ఎసిబి పనిచేయదని తెలిపింది. అవినీతి అధికారుల సమాచారాన్ని ఫిర్యాదు చేసేందుకు వుంచిన 14400 నెంబర్‌కు ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తోందని తెలిపింది. 14400కు వచ్చే కాల్స్‌ను తీసుకొని నిర్ధారించుకున్నాక దాడులు చేస్తామని ఎసిబి తెలిపింది. ప్రతి ఉద్యోగి అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరింది.

ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం

- పంటనష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలి : సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి- యంత్రాంగం

ఖరీఫ్‌లో పంట నష్టపోయిన ప్రతి రైతునూ ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం చేసింది. శ్రీకాకుళం, అనకాపల్లి జిల్లాలో ఎండిపోయిన వరి పంటలను సిపిఎం నాయకులు పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలని అనంతపురం జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టారు. అనంతపురం రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షాలు రాకపోవడంతో వేరుశనగ, కంది, పత్తి, ఆముదం, జొన్న, మొక్కజొన్న తదితర 16 రకాల పంటలు పూర్తిగా నష్టపోయినట్లు చెప్పారు. వేరుశనగ, పత్తి పంటల సాగుకు ఎకరాకు రూ. 45 వేలు ఖర్చు అవుతుండగా, ఎకరాకు కేవలం రూ.6,800లు మాత్రమే పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమన్నారు. జిల్లాలో పంటనష్టపోయిన ప్రతి ఎకరాకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా కనీసం రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని, సాగులో ఉన్న కౌలు రైతులకు పరిహారం చెల్లించాలని, బ్యాంకు అప్పులు మాఫి చేసి, వలసలు నివారించేందుకు ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించాలని, రోజు కూలీ రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



అనంతపురం రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ఎండిపోయిన పంటలను పరిశీలించిన నాయకులు

శ్రీకాకుళం జిల్లా నందిగాం, పలాస మండలాల్లోని వెంకన్నపేట, బోరుభద్ర, ఆనందపురం, మాదిగాపురం, కామధేనువు, లింగపురం, సవరలింగుపురం, సవరపడదాం తదితర గ్రామాల్లో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. రణస్థలం మండలంలోని కొండములగాం, కమ్మసిగడాం, వేల్పురాయి, బంటుపల్లి, కంబాలపేటలో వర్షాభావంతో నష్టపోయిన వరి పంటలను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి, కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల రమణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు తదితరులు పంటలను పరిశీలించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని ఉపమాక పంచాయతీ శివారు మనబాలవానిపాలెంలో ఎండిన వరి పొలాలను సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. కరువు కాటకాలతో రైతులు, కూలీలు అల్లాడుతుంటే ప్రభుత్వం ఆదుకునే చర్యలు చేపట్టకపోవడం అన్యాయమన్నారు. అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



అభివాదం చేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు

ఉద్యోగ భద్రత కల్పించాలి

- 11న చలో విజయవాడ, 20న సమ్మె
- సమగ్ర శిక్షా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ప్రాజెక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి సమగ్ర శిక్షా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో ఆ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం బాలకాశి, బి కాంతారావు, ఉపాధ్యక్షులు కె విజయ్ సోమవారం విలేకరులతో మాట్లాడారు. సమావేశం అనంతరం నాయకులతో కలిసి సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావును కలిసి సమ్మె నోటీసును అందించారు. అంతకుముందు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారంలో రాష్ట్రప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పిఆర్‌సి అమలు చేయకుండా నెలలు తరబడి వేతనాలు విడుదల చేయకపోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం టైం స్కేల్‌పై జీవోలు మీద జీవోలు ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. ఉద్యోగుల మధ్య విభేదాలు, విభజన సృష్టించే విధానాలు అమలు చేస్తోందని మండిపడ్డారు. ప్రాజెక్టులో ఉద్యోగుల వేతనాల్లో రకరకాల వేతనాలు చెల్లిస్తూ కొత్త విధానాలకు తెరలేపారని చెప్పారు. పార్ట్‌టైం పేరుతో తక్కువ జీతాలు ఇచ్చే విధానాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కొన్ని విభాగాలకు, కెజిబివి టీచర్లకు అరకొర జీతాలు పెంచి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామన్న హామీని ఎందుకు అమలు చేయలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, సలహాదారులు, అధికారులకు నాలుగున్నరేళ్లుగా వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి 25వేల మంది ఉద్యోగుల కుటుంబాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా, రాష్ట్ర కమిటీలు, అన్ని సంఘాలు, ఉద్యోగులతో కలిసి డిసెంబర్ 20 నుంచి సమ్మెకు వెళ్తున్నామని హెచ్చరించారు. ఈ నెల 22 నుంచి 25లోపు అన్ని జిల్లాల అధికారులు, మండల అధికారులకు నోటీసులు ఇస్తామన్నారు. 25 నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇస్తామన్నారు. 27, 28 తేదీల్లో మండల కేంద్ర, స్కూళ్ల వద్ద భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేస్తామని చెప్పారు. డిసెంబర్ 3న జిల్లా కేంద్రాల్లో ఆవేదన దీక్ష ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 11న చలో విజయవాడ కార్యక్రమం ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సిహెచ్ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన ఎండిన మొక్కలను చూపుతున్న కె రామకృష్ణ

కరువుపై సర్కార్ అబద్ధాలు చెబుతోంది

- కృష్ణాజలాల హక్కులను కాపాడటంలో విఫలం
- 30 గంటల దీక్షలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తీవ్రమైన వర్షాభావంతో కరువు తాండవిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా కరువు తీవ్రతలేదని అబద్ధాలను చెబుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. రాష్ట్రంలో కరువు, కృష్ణా జలాల పున:పంపిణీ అంశాల్లో రాష్ట్రప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం విజయవాడలో సిపిఐ ఆధ్వర్యాన 30 గంటల దీక్ష ప్రారంభమైంది. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి తెచ్చిన ఎండిపోయిన పంటలను దీక్షా శిభిరంలో ప్రదర్శించారు. ఈ దీక్షలను ఉద్దేశించి కె రామకృష్ణ మాట్లాడారు. రాష్ట్రంలో కరువు మండలాలు 400 ఉంటే ఆ తీవ్రతను రాష్ట్రప్రభుత్వం తగ్గించి చెబుతోందన్నారు. ముఖ్యమంత్రే కాదు మంత్రులు, ఎమ్మెల్యేలెవరూ మాట్లాడక పోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ఇటీవల కేబినెట్‌లో కరువుపై చర్చించకపోవడం దుర్మార్గమని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కర్ణాటక ఎన్నికలకు ముందు తుంగభద్ర ఆయకట్టు దెబ్బతినేలా అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు నిదులను ఇచ్చారని, ఇప్పుడు తెలంగాణాలో రాజకీయ లబ్ధికోసం కృష్ణా ట్రిబ్యునల్ తీర్పును అపహాస్యం చేసేలా కృష్ణాజలాల పున:పంపిణీకి గెజిట్‌ను విడుదల చేశారని అన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రయోజనాలు దెబ్బతింటున్నా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడక పోవడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ఆలిండియా కిసాన్ సభ అద్యక్షులు రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు జెల్లి విల్సన్, ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ, కాంగ్రెస్ నాయకులు సుంకర పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై నిర్లక్ష్యం తగదు

(మొదటి పేజీ తరువాయి)

తగదన్నారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షలను సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడింది మున్సిపల్ కార్మికులేనని గుర్తు చేశారు. ప్రాణాలకు తెగించి ఆ విధమైన కృషి చేయకుంటే ప్రజల పరిస్థితి ఏమౌనో ముఖ్యమంత్రికి తెలియదా? అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులు ఉద్యోగులని చెప్పి సంక్షేమ పథకాలకు కోత పెట్టారని, ఉద్యోగులకు ఇచ్చే ఒక్క బెనిఫిట్ కూడా వీరికి అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దీక్షలకు ఎపి మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుఎస్.రవికుమార్, సిఐటియు, ఎపి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, శ్రామిక మహిళా సంఘం, కెవిపిఎస్, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పార్వతీపురం, సాలూరు, పాలకొండలో కార్మికులు నిరసనలు కార్యక్రమం నిర్వహించారు. గ్రేటర్ విశాఖ పరిధిలోని భీమిలి, మధురవాడ, జ్ఞానాపురం జోనల్ కార్యాలయాలు, శ్రీహరిపురం వార్డు కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా చేశారు. జివిఎంసి అనకాపల్లి జోనల్ మస్తర్ పాయింట్ వద్ద పారిశుధ్య కార్మికులు, కాబ్ డ్రైవర్లు నిరసన తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నా చేశారు. ఏలూరు జిల్లాలో ఏలూరు నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద, చింతలపూడి నగర పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతపురంలో మున్సిపల్ కార్మికులు పనిముట్లు, చీపుర్లు, పార్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. నెల్లూరులో ప్రతి రోజులాగానే తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు విధులు నిర్వహించిన కార్మికులు అనంతరం కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం అక్కడ ధర్నా చేశారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో ర్యాలీ, మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వైఎస్ఆర్ జిల్లా కడప, పొద్దుటూరుల్లో నిరసన తెలిపారు. ప్రకాశం జిల్లా ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా చేశారు.

పత్తి రైతు చిత్తు

(మొదటి పేజీ తరువాయి)

సెప్టెంబర్‌లోనే ప్రారంభమైంది. కానీ, రెండు రోజుల క్రితం వరకు ఈ రెండు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాలేదు. రెండు రోజుల క్రితం పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, విజయనగరం జిల్లా రాజాంలో ఏర్పాటయ్యాయి. ఈ రెండు కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకురావడానికి రైతులు అధిక వ్యయప్రయాసకు గురికావాల్సి వస్తోంది. తీరా తీసుకొచ్చాక ఇ-క్రాప్ నమోదు కాలేదనే నెపంతో తిరస్కరించడం, తేమ పేరుతో ధర తగ్గించడం చేస్తున్నారు. దీంతో, గ్రామాల్లోకి వస్తున్న పత్తి వ్యాపారులకు రైతులు తెగనమ్ముకోవాల్సి వస్తోంది.

'బీచ్‌శాండ్' వెనుక కేంద్రం!

(మొదటి పేజీ తరువాయి)

రంగాన్ని అనుమతించాలని పేర్కొంది. ఇలా మోడీ సర్కారు వైఖరి మారడానికి కారణమేంటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

గుట్టుచప్పుడు కాకుండా...!

ఆగస్టులో జరిగిన పార్లమెంటు సమావేశాల్లో ఆఫ్‌షోర్ మైనింగ్‌ను ప్రైవేటు రంగానికి అప్పగిస్తూ మైన్స్ అండ్ మినరల్స్ చట్టంలో సవరణ తీసుకువచ్చింది. ప్రతిపక్ష సభ్యులందరు మణిపూర్ దారుణాలపై చర్చ జరగాలని పట్టుబడుతున్న సమయంలో ఈ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆమోదం పొందింది. ఈ మైనింగ్ పరిధిలోకి 12 రకాల ఆఫ్‌షోర్ ఖనిజాలను తీసుకురావడంతో పాటు 50 సంవత్సరాల లీజుకు ఇవ్వడానికి కేంద్రం ప్రతిపాదించింది. అయితే, అటమిక్ మినరల్స్‌ను మినహాయిస్తున్నట్లు దీనిలో పేర్కొన్నప్పటికీ ఒక్కసారి ఆఫ్‌షోర్‌లో కార్పొరేట్ రంగం తిష్టవేసిన తరువాత ఏం జరుగుతుందో తెలుసుకోవడం అంత సులభం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నిర్వచనం మార్పు

బీచ్‌శాండ్ నిర్వచనం మార్చడం ద్వారా అదాని గ్రూపునకు అనుకూల నిర్ణయం తీసుకోవడానికి కేంద్రం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మైన్స్ అండ్ మినరల్స్ చట్టం ఖనిజాలను ఎ.బి.సి అనే మూడు రకాలుగా విభజిస్తోంది. పార్ట్‌బిలో ఆటమిక్ మినరల్స్ ఉంటాయి. దేశ భద్రత దృష్ట్యా వీటి వెలికితీతను ప్రైవేటు రంగానికి ఇవ్వకూడదని 2019లో చేసిన చట్ట సవరణలో పేర్కొన్నారు. తాజాగా మోడీ ప్రభుత్వం పార్ట్‌బినుండి కొన్ని ఖనిజాలతో డి గ్రూపును ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. 'క్రిటికల్ అండ్ స్ట్రాటజిక్ మినరల్స్' పేరిట ఏర్పాటు చేయనున్న ఈ గ్రూపులో మొత్తం ఎనిమిది ఖనిజాలు ప్రతిపాదించారు. ఇవి దాదాపుగా అదాని గ్రూపు ఆసక్తి చూపిన ఖనిజాలే అని ఆ రంగానికి చెందిన నిపుణులు అంటున్నారు. కొత్త గ్రూపులోకి మార్చడంతో ఇవి కూడా ప్రైవేటు రంగాన్ని అనుమతించిన ఆఫ్‌షోర్ మైనింగ్ పరిధిలోకే రానున్నాయి. ఈ ప్రక్రియ ఈ ఆర్థిక సంవత్సరాంతంలోగా పూర్తవుతుందని భావిస్తున్నారు. అంటే అదానికి రెడ్‌కార్పెట్ పరిచినట్టే!

రాష్ట్రంలో ఏం జరిగింది ?

రాష్ట్రంలోని రెండు బీచ్‌శాండ్ మైన్‌లు ఎపిఎండిసి పేరిటే ఉన్నాయి, అయితే, 'ప్రాజెక్టు డెవలపర్ కమ్ ఆపరేటర్' పేరిట 92 శాతం వాటాను ఆఫర్ చేస్తూ టెండర్లు పిలిచారు. దీంతో అదాని కోసమే ప్రభుత్వం ఈ చర్యకు తెగబడిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల గౌతమ్ అదాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఆ భేటీలోనే ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. అయితే, రాష్ట్ర ప్రభుత్వాలు ' ప్రాజెక్టు డెవలపర్'ను ఏర్పాటు చేసుకోవచ్చని ఆఫ్‌షోర్ మైనింగ్‌లో ప్రైవేటు రంగాన్ని అనుమతిస్తూ కేంద్రం తీసుకువచ్చిన చట్ట సవరణలో పేర్కొనడం గమనార్హం.!

మూడేళ్లుగా ఏం చేస్తున్నారు?

(మొదటి పేజీ తరువాయి)

పునరాలోచన అవసరమని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల్లో మూడేళ్ల క్రితం పంపినవి కూడా ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది. గవర్నర్ కార్యాలయానికి ఏ బిల్లు ఎప్పుడు వచ్చినదీ తేదీలతో సహా వివరాలు తమ దగ్గర ఉన్నాయని కోర్టు పేర్కొ ప్రస్తుత గవర్నర్ ఆర్‌ఎన్ రవి నవంబర్ 2021లో బాధ్యతలు స్వీకరించారని ఎజి అనగా, ఏదేమైనా గవర్నర్ ఆలస్యం చేశారా? లేదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. తమిళనాడు అసెంబ్లీ మళ్లీ బిల్లులను ఆమోదించి పంపింది. గవర్నర్ ఏం చేస్తారో చూద్దాం అంటూ తదుపరి విచారణను డిసెంబరు ఒకటో తేదీకి వాయిదా వేసింది. తమిళనాడు రాష్ట్రం తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ అభిషేక్ సింఘ్వీ కోర్టులో తమ వాదనలు వినిపించారు. గవర్నరు గత వారం వెనక్కి బిల్లులు పంపేటప్పుడు దానికి కారణాలేవీ తెలపలేదన్న విషయాన్ని వారు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పున్ణపరిశీలనకు బిల్లులను పంపేటప్పుడు వాటికి కారణాలను ఒక నోట్ రూపంలో తెలియజేయాలని రాజ్యాంగ నిబంధనలు చెబుతున్నాయని, అయితే, గవర్నర్ కేవలం "నేను ఆమోదం నిలుపుదల చేస్తున్నాను" అని ఒక్క ముక్క మాత్రమే పేర్కొన్నారని వారు తెలిపారు.

బిల్లును సభకు పంపకుండా గవర్నర్ సమ్మతి నిలుపుకోగలరా?

విచారణ సందర్భంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులకు సంబంధించి గవర్నర్‌కు ఉన్న అధికారాలను కూడా ధర్మాసనం పరిశీలించింది. "ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు మూడే ఆప్షన్స్ ఉంటాయని, ఆయన వద్దకు వచ్చిన బిల్లులకు ఆమోదం తెలపడం, పున్ణపరిశీలనకు వెనక్కి పంపడం, రాష్ట్రపతికి నివేదించడం. అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బిల్లులను పున్ణపరిశీలన కోసం గవర్నరు వెనక్కి పంపాల్సి వస్తే వీలైనంత త్వరగా ఆ పనిచేయాల్సి ఉంటుందని, లేకుంటే అది రాజ్యాంగ నిబంధనలను అపహాస్యం చేయడమేనని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ అన్నారు. తమిళనాడు ప్రభుత్వం తరపు మరో సీనియర్ న్యాయవాది పి. విల్సన్ వాదనలు వినిపిస్తూ గవర్నర్‌ను నిరవధికంగా బిల్లులను నిలుపుదల చేయడానికి అనుమతిస్తే, పాలన స్తంభించిపోతుందని అన్నారు. అదీగాక గవర్నర్‌కు అటువంటి అధికారమేదీ రాజ్యాంగం ఇవ్వలేదని పేర్కొన్నారు. బిల్లును సభ మళ్లీ ఆమోదించిన తర్వాత గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపగలరా? అని సిజెఐ ప్రశ్నించగా, అటువంటి అవకాశమే లేదని సీనియర్ న్యాయవాదులు సింఘ్వీ, రోహత్గీ ఏకగ్రీవంగా బదులిచ్చారు. "గవర్నర్ రవి ఇంతకుముందు కూడా చాలా ఆలస్యం తరువాత నీట్ మినహాయింపు బిల్లును వెనక్కి పంపారు. అసెంబ్లీ మళ్లీ బిల్లును ఆమోదించిన తరువాత మాత్రమే దానిని రాష్ట్రపతికి పంపారు. ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం కోరుతూ వచ్చిన బిల్లుపై ఆయన ఇదే వైఖరిని అవలంబించారు" అని తెలిపారు. గవర్నర్ కార్యాలయానికి మొత్తం 181 బిల్లులు వచ్చాయని, వాటిలో 152 బిల్లులకు ఆమోదం లభించిందని ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. "ఐదు బిల్లులను ప్రభుత్వమే ఉపసంహరించుకుంది. రాష్ట్రపతి ఆమోదం కోసం తొమ్మిది బిల్లులు రిజర్వ్ చేయబడ్డాయి. పది బిల్లులకు ఆమోదం నిలుపుదల చేయబడ్డాయి. 2023 అక్టోబర్‌లో వచ్చిన ఐదు బిల్లులు పరిశీలనలో ఉన్నాయి" అని తెలిపింది.

ప్రభుత్వోద్యోగులుగా గుర్తించండి

- ఐసిడిఎస్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి
- రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల నిరసనలు



అమలాపురం కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలకు మద్దతుగా దీక్షల్లో కూర్చొన్న ఎమ్మెల్సీ ఐవి

ప్రజాశక్తి- యంత్రాంగం

ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరిలో ఒకరోజు నిరసన దీక్ష నిర్వహించారు. తమ సమస్యలను డిసెంబర్ ఎనిమిదిలోపు పరిష్కరించని పక్షంలో నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. అనంతరం సిడిపిఒలకు వినతిపత్రాలు అందజేశారు. సిఐటియు, ఐఎఫ్‌టియు, అంగన్‌వాడీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఈ కార్యక్రమం చేపట్టారు.

తూర్పుగోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలో ఒకరోజు నిరసన దీక్ష నిర్వహించారు. కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన దీక్షలను ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐవి మాట్లాడుతూ.. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సెంటర్లకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని కోరారు. ఫేస్‌యాప్‌ను రద్దు చేయాలని, అర్హులకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ హిమాన్షుశుక్లాకు వినతిపత్రం అందించారు. కొత్తపేటలో నిర్వహించిన దీక్షలకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు మద్దతు తెలిపారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన దీక్షలు నిర్వహించారు. పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లోని అన్ని సిడిపిఒ కార్యాలయాల వద్ద ఒక రోజు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. అనంతరం ఆయా సిడిపిఒలకు వినతిపత్రాలు అందజేశారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని డుంబ్రిగుడ, అనంతగిరిలో ధర్నా చేపట్టారు. ముంచంగిపుట్టులో ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటుచేశారు. చింతపల్లిలో నిరాహార దీక్ష చేపట్టారు. కొయ్యూరు మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి, కశింకోట, యలమంచిలి కేంద్రాల్లోని ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి లోకనాథం మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. చిత్తూరు, పుత్తూరు, నాయుడుపేట ఐసిడిఎస్ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే డిసెంబర్ ఎనిమిది నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు కర్నూలు ఐసిడిఎస్ పిడి, సిడిపిఒలకు అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు సమ్మె నోటీసును అందజేశారు. ఆస్పరి సచివాలయం దగ్గర నిరసన చేపట్టారు. ఆదోని, ఎమ్మిగనూరులో సిడిపిఒ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సత్యసాయి జిల్లా, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో ఐసిడిఎస్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి, సిడిపిఒలకు వినతిపత్రాలు అందజేశారు.

చిన్ని బంగారు వరల్డ్ కప్ తయారీ

ప్రజాశక్తి - పెద్దాపురం(కాకినాడ జిల్లా)



వరల్డ్ కప్ బంగారు సూక్ష్మ కళాఖండం

కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టణానికి చెందిన సూక్ష్మ కళాఖండాల శిల్పి, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత తాళాబత్తుల సాయి 2023 ప్రపంచ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో సూక్ష్మ బంగారు వరల్డ్ కప్‌ను రూపొందించారు. 0.5 మిల్లీగ్రాముల బంగారంతో దీనిని రూపొందించానని ఆయన సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీనిని తయారు చేసేందుకు రెండు గంటల సమయం పట్టిందని పేర్కొన్నారు. గతంలో పలు సూక్ష్మఖండాలను తయారు చేశానని, ఇందుకుగాను గతంలోనే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించానని గుర్తు చేశారు.



విజయవాడ లెనిన్ సెంటర్‌లో ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

విద్యుత్‌ను ప్రయివేటీకరించొద్దని ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ

విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరణ చేసేందుకు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ లెనిన్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ ప్రభుత్వ రంగంలోనే ఉండాలన్నారు. ఆదానీకి కారు చౌకగా విద్యుత్ రంగాన్ని కట్టపెట్టేందుకే మోడీ ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లు 2020ని తీసుకువచ్చిందని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఈ పదేళ్ల కాలంలో ఒక్క ప్రభుత్వ రంగ సంస్థనైనా ఏర్పాటు చేయలేదని అన్నారు. రాష్ట్రంలోని వైసిపి, టిడిపి ఈ విద్యుత్ బిల్లుని వ్యతిరేకించాలని కోరారు. మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను వెనక్కి తీసుకోపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిజెపిని, దానితో అంటకాగే పార్టీలను మట్టి కరిపిస్తారని హెచ్చరించారు. ప్రయివేటీకరణ వల్ల ప్రజలపై తీవ్ర భారాలు పడతాయన్నారు. యూనిట్ రూ. పదిపైగా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రజలందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎన్‌సిహెచ్ సుప్రజ, కె దుర్గారావు, కార్యదర్శులు సుధాకర్, ఎ కమల, ఇవి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రాలేదని పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం

- కానిస్టేబుల్ బెదిరింపులతో మనస్తాపం

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

భార్య కాపురానికి రాలేదని పోలీస్‌స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకుని భర్త నిప్పంటించుకున్న ఘటన తిరుపతి జిల్లాలో కలకలం సృష్టించింది. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉంది. బాధితుడి కథనం మేరకు.. విజయవాడకు చెందిన మణికంఠకు తమిళనాడు రాష్ట్రం తిరుత్తణికి చెందిన దుర్గతో పది సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు. బతుకుదెరువు కోసం వీరు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్లారు. మూడు నెలల క్రితం భర్తతో విభేదించిన దుర్గ హైదరాబాద్ నుంచి తిరుపతికి వచ్చారు. కాపురానికి రావాలని భర్త పదేపదే ప్రాథేయపడిన దుర్గ నిరాకరించారు. ఈ క్రమంలో భాకరాపేటకు చెందిన సోను అలాయాస్ బాషాతో దుర్గాకు పరిచయం ఏర్పడింది. దీంతో ఇద్దరూ కలిసి చంద్రగిరి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు సహకారంతో భాకరాపేటలో మకాం పెట్టారు. విషయం తెలుసుకున్న మణికంఠ చంద్రగిరి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి కానిస్టేబుల్‌ను నిలదీశాడు. భార్యను వదిలేసి వెళ్లిపోవాలని... లేకుంటే దొంగతనం కేసుపెట్టి లోపలేస్తానని మణికంఠను కానిస్టేబుల్ బెదిరించాడు. దీంతో, మనస్తాపం చెందిన మణికంఠ తన ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పు అంటించుకున్నారు. మంటలతోనే స్టేషన్‌లోకి వెళ్లి ఆర్తనాదాలు చేశారు. పోలీసులు, స్థానికులు మంటలను ఆర్పారు. తిరుపతి రుయా ఆస్పత్రికి అయనను తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

అదానీ వ్యాపారాన్ని వృద్ధి చేయడమే మోడీ లక్ష్యం

- ఐద్వా అఖిల భారత సన్నాహక సమావేశంలో పుణ్యవతి

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖ)



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా అఖిల భారత కోశాధికారి పుణ్యవతి

అదానీ వ్యాపారాన్ని వృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుని మోడీ పనిచేస్తున్నారని ఐద్వా అఖిల భారత కోశాధికారి ఎస్.పుణ్యవతి విమర్శించారు. ఫిబ్రవరిలో విశాఖలో నిర్వహించే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అఖిల భారత సమావేశాల సన్నాహక సమావేశాన్ని సోమవారం విశాఖ జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్.పుణ్యవతితోపాటు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి.ప్రభావతి, డి.రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా పుణ్యవతి మాట్లాడుతూ.. అదానీ కోసం విశాఖపట్నం సముద్రాన్ని సైతం మోడీ వదలిపెట్టలేదన్నారు. భవిష్యత్తులో సముద్రాన్ని చూడడానికి డబ్బు చెల్లించాల్సి వస్తుందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చింది మొదలు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. మనువాదపు భావజాలాన్ని దేశంపై రుద్దే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తూనే ఉందన్నారు. చివరకు భిన్నత్వంలో ఏకత్వం అన్న దేశ లక్షణాన్ని కూడా తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. ప్రమాదకారి అయిన మోడీ నుంచి దేశాన్ని, మహిళలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వివరించారు. అందులో భాగంగానే గత నెల 5న ఢిల్లీలో జరిగిన భారీ బహిరంగ సభలో 'మోడీ హటావో - దేశ్ భచావో, నారీ భచావో' నినాదాన్ని తీసుకున్నామని చెప్పారు. ఆ నినాదాన్ని ముందుకు తీసుకుపోవడానికి విశాఖలో నిర్వహించే అఖిల భారత సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి.ప్రభావతి, డి.రమాదేవి మాట్లాడుతూ.. మత్తుమందు కారణంగా విశాఖ జిల్లాలో మహిళలపై హింస పెరుగుతోందన్నారు. వీటిని నిరోధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ధరలు పెరుగుదల, మహిళలు- హింస, డ్వాక్రా వంటి వివిధ రకాల అంశాలపై జాతీయ నాయకులతో ఐద్వా అఖిల భారత సమావేశాల సందర్భంగా సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం నాంది పలకబోతున్న ఈ సమావేశాలను ప్రజానీకం అంతా ఆర్థిక, హార్థిక సహాయాన్ని అందించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ జి.ప్రియాంక, ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల నాయకులు రమణమ్మ, విమల, హైమావతి, లక్ష్మి, వరలక్ష్మి, నాగరాణి, భారతి, మాణిక్యం, రమ, అనురాధ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంటలపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి- వికోట (చిత్తూరు జిల్లా)

చిత్తూరు జిల్లా వికోట మండలంలోని నాగిరెడ్డిపల్లి, రామకుప్పం మండల పరిధిలోని ననియాల, నారాయణపురం తాండా గ్రామ అటవీ శివార్లలోని పంటలను ఏనుగులు ఆదివారం ధ్వంసం చేశాయి. నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు బోయకొండప్ప రెండు ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్నారు. ఆదివారం తెల్లవారు జామున 15 ఏనుగుల గుంపు గ్రామ శివారులోని పంటను తిన్నంత వరకు తిని తొక్కి ధ్వంసం చేశాయి. దీనివల్ల సుమారు రూ.50 వేలకు పైగా నష్టం వాటిల్లిందని, కోత దశలో ఉన్న పంటను ఏనుగులు తొక్కి నేలమట్టం చేశాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రామకుప్పం మండల పరిధిలోని కామరాజు నాయక్, రాఘవ నాయక్, గోవిందస్వామి నాయక్, శివ నాయక్‌లకు చెందిన వరి, రాగి, అరటి పంటలను ఆదివారం అర్ధరాత్రి ఏనుగులు నాశనం చేయడమే కాక వ్యవసాయ పరికరాలను కూడా ధ్వంసం చేశాయి. ఈ ఘటనల నేపథ్యంలో రైతులు రాత్రి సమయాల్లో పంటపొలాల వైపు వెళ్లేందుకు భయభ్రాంతులకు గుర వుతున్నారు. అప్పులు చేసి సాగు చేశామని ఏనుగులు నాశనం చేయడంతో వేల రూపాయలతో నష్టం వాటిల్లిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై శాశ్వతమైన నివారణ చర్యలు తీసుకోవాలని, తమకు నష్టపరిహారం అందివ్వాలని వారు కోరుతున్నారు.



వి కోటలో వరి పంటలను తొక్కినాశనం చేసిన ఏనుగులు

గజ దాడుల్లో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఏనుగుల దాడుల్లో భారీగా రైతులు నష్టపోతున్నారని, వారిని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. నాశనమైన పంటను సిపిఎం నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ జిల్లాలోని పలమనేరు, వికోట, రామకుప్పం, సోమల, సదుం, బైరెడ్డిపల్లి మండలాలు అటవీ సరిహద్దున ఉండటంతో తరచూ గ్రామాల్లోకి వచ్చి ఏనుగులు భీభత్సం సృష్టిస్తున్నాయన్నారు. దీంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఏనుగులు పంట పొలాల్లోకి, గ్రామాల్లోకి చొరబడుతున్నాయని, వాటిని అరికట్టడంలో సరైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని విమర్శించారు.

వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

సిఎం జగన్ అవినీతి రూ.1.65 లక్షల కోట్లు

పులివెందుల పోలీస్‌స్టేషన్‌లో రామచంద్ర యాదవ్ ఫిర్యాదు

ప్రజాశక్తి-పులివెందుల రూరల్ (వైఎస్ఆర్ జిల్లా)



పోలీస్‌స్టేషన్లో జగన్‌పై ఫిర్యాదు చేస్తున్న రామచంద్ర యాదవ్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.1.65 లక్షల కోట్లు అవినీతికి పాల్పడ్డారంటూ వైఎస్ఆర్ జిల్లా పులివెందుల పట్టణ పోలీస్ స్టేషన్‌లో భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఫిర్యాదు చేశారు. వైసిపి కార్యకర్తల కూడా రాష్ట్రాన్ని దోచుకున్నారని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ పౌరుషానికి, పులివెందుల మంచితనానికి చెడ్డ పేరు తీసుకువచ్చి, ఈ రోజు రౌడీ సీమ అంటూ కొంతమంది సంబోధిస్తూ ఉంటే బాధేస్తోందని పేర్కొన్నారు. జగన్ శంకుస్థాపనలతో పరిశ్రమలంటూ జిల్లా వాసులను మోసం చేశారని విమర్శిస్తున్నారు. ఆయన ఆగడాలతో పక్క రాష్ట్రంలో జగన్ తల్లి, చెల్లి తల దాచుకున్నారని పేర్కొన్నారు. అధికారం కోసం బాబాయ్ వివేకానే అంతమొందించారని ఆరోపించారు. పులివెందుల నుంచే సిఎం అవినీతిపై పోరాటంలో తొలి అడుగు వేస్తానన్నారు. అవినీతి చేయలేదని 24 గంటల్లో ప్రమాణం చేస్తే వైసిపి జెండా పట్టుకుంటానని పేర్కొన్నారు.

ఫిజిక్స్‌వాలాలో 120మందికి ఉద్వాసన

న్యూఢిల్లీ : కరోనా కాలంలో అవకాశాలను అందిపుచ్చుకోవడానికి వెలిసిన ఎడ్‌టెక్ సంస్థలు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయి. వ్యాపారం తగ్గి.. ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడంతో పొదుపు చర్యలకు దిగుతున్నాయి. ఇందులో భాగంగా ఉద్యోగులపై వేటు వేస్తున్నాయి. తాజాగా మరో ఎడ్‌టెక్ స్టార్టప్ ఫిజిక్స్‌వాలా 120 మంది ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నట్లు సమాచారం. వ్యయాలను తగ్గించుకునేందుకే సిబ్బందిపై వేటు వేశామని ఫిజిక్స్‌వాలా హెచ్ఆర్ ప్రతినిధి సతీష్ ఖెంగ్రే తెలిపారు.

PHYSICSWALLAH

యాత్రికుల రద్దీ నేపథ్యంలో శబరిమలకు ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శబరిమలకు వెళ్లే యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈనెల 22 నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. సికింద్రాబాద్, కాచిగూడ, కాకినాడ, నరసాపూర్ నుండి ఈ రైళ్లు బయలుదేరుతాయని పేర్కొంది.

ట్రైన్ నెంబరు	నుండి - వరకు	బయలుదేరు సమయం(గంటలు)	గమ్యం చేరు సమయం	ప్రయాణపు తేదీ
07129	సికింద్రాబాద్-కొల్లాం	16.30 (సోమ)	23.55(మంగళ)	26.11.23, 3.12.23
07130	కొల్లాం- సికింద్రాబాద్	02.30(మంగళ)	08.55(బుధ)	28.11.23 05.12.23
07119	నరసాపూర్-కొట్టాయం	15.50(ఆది)	16.50(సోమ)	26.11.23 03.12.23
07120	కొట్టాయం-నరసాపూర్	19.00(సోమ)	21.00(మంగళ)	27.11.23 04.12.23
07123	కాచిగూడ-కొల్లాం	17.30(బుధ)	23.55(గురు)	22.11.23 29.11.23 06.12.23
07124 ,	కొల్లాం-కాచిగూడ	02.30(శుక్ర)	10.30(శని)	24.11.23 01.12.23, 08.01.23
07125	కాకినాడటౌన్- కొట్టాయం	17.40(గురు)	22.00(శుక్ర)	23.11.23, 30.11.23
07126	కొట్టాయం-కాకినాడ టౌన్	00.30(శని)	04.00(ఆది)	25.11.23 02.12.23
07127	సికింద్రాబాద్- కొల్లాం	15.00(శుక్ర)	19.30(శని)	24.11.23 01.12.23
07128	కొల్లాం- సికింద్రాబాద్	23.00(శని)	04.30(సోమ)	25.1123 02.12.23

ఈనోలో చప్పరించే బిల్లల విడుదల

న్యూఢిల్లీ : ఎసిడిటీ నుంచి తక్షణం ఉపశమనం కల్పించడానికి ఉపయోగించే ఈనోలో కొత్తగా చప్పరించే బిల్లలు (ఈనో చూవి బైట్స్)ను విడుదల చేసినట్లు హేలియన్ సంస్థ వెల్లడించింది. ఇప్పుడు చప్పరించేందుకు అనువైన యాంటాసిడ్ ఈనో చూవబుల్ బైట్స్‌ను టాంగీ లెమన్, జెస్టీ ఆరెంజ్ రెండు రుచులలో ఆవిష్కరించినట్లు పేర్కొంది.

సంపాదకీయం

కావలసింది క్రీడాస్ఫూర్తి

మెగా క్రికెట్ ఈవెంట్ ప్రపంచకప్ టోర్నీలో ఆస్ట్రేలియా కప్పు సాధించి జగజ్జేతగా నిలిచింది. వన్డే క్రికెట్‌లో ఆసిస్ ప్రపంచ టైటిల్‌ను సాధించడం ఇది ఆరవసారి. ఆస్ట్రేలియాకు ఇది చారిత్రక విజయం. టోర్నీలో ఆది నుంచీ అత్యుత్తమ పెర్ఫార్మెన్స్‌తో వరుస విజయాలను తన ఖాతాలో వేసుకున్న భారత్ చివరి పరీక్షలో విఫలం కావటంతో మెగా కప్పు కల చెదిరిపోయింది. ఆదివారం సాయంత్రం అహ్మదాబాద్ నరేంద్ర మోడీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి భారత ఆటగాళ్లను, కోట్లాది మంది అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. ఆస్ట్రేలియా, భారత్ మధ్య జరిగిన ఫైనల్స్‌లో ఆరు వికెట్ల తేడాతో కంగారూలు విజయం సాధించారు. టీమిండియా ఘోర పరాజయం పాలైంది. ఆతిథ్య జట్టు అయిన భారత్ తన సొంత గడ్డపై ఫైనల్స్‌లో ఓడిపోవడం క్రికెట్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. గ్రూపు మ్యాచుల్లో ఓటమి ఎరగకుండా వరుసగా పది విజయాలు సొంతం చేసుకుంది టీమిండియా. టైటిల్‌ను సాధించిన ఆస్ట్రేలియా లీగ్ దశలో రెండు మ్యాచ్‌లు ఓడిపోయింది. ఆరు వికెట్ల తేడాతో భారత్ చేతిలో పరాజయం పాలైంది. దక్షిణాఫ్రికా చేతిలో 134 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. దాంతో సెమీఫైనల్‌కైనా వస్తుందా అనిపించింది. ఆ తర్వాత అన్ని గేమ్‌లనూ గెలిచి ఫైనల్‌కు చేరి, అప్పటి వరకు ఓటమి ఎరుగని భారత్‌ను చాకచక్యంగా ఓడించింది. క్రికెట్ ప్రపంచంలో ఇదొక చరిత్ర.

మూడవ తడవ కప్పు సాధించాలన్న భారత్ ఆశలు చివరి ఘట్టంలో ఆవిరి కావడానికి కారణం స్వయంకృతాపరాధమే. గతంలో 2003లోనూ ఇలాగే జరిగింది. అప్పుడూ భారత్ ఆస్ట్రేలియాతోనే తలపడగా, ఆస్ట్రేలియా కప్పును ఎగరేసుకుపోయింది. ఇప్పటి వరకు 1984లో కపిల్‌దేవ్ సారథ్యంలో, 2011లో మహేంద్రసింగ్ ధోని కెప్టెన్సీలో మన దేశానికి వరల్డ్‌కప్ సాకారమైంది. మళ్లీ అటువంటి విజయం రావాలంటే భారత జట్టు అందుకు తగ్గట్టు సన్నద్ధం కావాలి. ఆదివారంనాటి ఫైనల్ మ్యాచ్‌ను చూసినట్లయితే మన టీంలోని లోపాలు, బలహీనతలు కనిపిస్తాయి. టీంలో పేసర్ ఆల్‌రౌండర్లు ఒకరిద్దరి కంటే లేరు. స్పిన్ ఆడేవారూ లేరు. ఫీల్డింగ్ కొంత వరకు బానే ఉందనిపించినా బ్యాంటింగ్ దగ్గరికొచ్చేసరికి తడబడ్డారు. ఇటువంటి తప్పులే టీమిండియా కప్పు చేజార్చుకోడానికి కారణమయ్యాయని క్రీడా విశ్లేషకులు బలంగా నొక్కిచెబుతున్నారు. తొలుత అపజయాలు మూటగట్టుకొని కంగారు పడ్డ ఆస్ట్రేలియా, టీమిండియా బలహీనతలను సమర్ధవంతంగా అందిపుచ్చుకుంది. అనూహ్య ప్రతిభ కనబర్చి కప్పు గెలిచింది.


కేంద్రంలో బిజెపి, నరేంద్ర మోడీ జమానా వచ్చాక ఆటల్లో క్రీడా స్ఫూర్తి కాకుండా మతోన్మాదాన్ని, సంకుచిత జాతీయతత్వాన్ని నూరిపోస్తోంది. మైదానంలో విజయాన్ని 'జాతీయవాదం' విజయంగా వ్యాఖ్యానించేదాకా పరిస్థితి వచ్చింది. వరల్డ్‌కప్‌ను ఒక ఫోబియా కింద మార్చేసింది. తమ సొంత జట్టు మాత్రమే గెలవాలన్న ఉన్మాదాన్ని కొన్ని హిందుత్వ శక్తులు పనిగట్టుకొని సామాజిక మాధ్యమాలలో విద్వేష ప్రచారం చేశాయి. విద్వేష పూరిత ప్రసంగాలు, ప్రకటనలు క్రీడాకారులను తిట్టేంత వరకు తెచ్చాయి. ఈ పరిస్థితులే ఫైనల్‌లో టీమిండియాను తీవ్ర ఒత్తిడికి గురి చేశాయి. భావోద్వేగానికి కారణమయ్యాయి. దేశ వ్యాప్తంగా రాజకీయ పార్టీలు ఫైనల్ మ్యాచ్‌ను తమ సొంత ఖర్చులతో పోటీలు పడి భారీ స్క్రీన్లపై ప్రదర్శనలకు పురిగొల్పాయి. వేలాది మందిని సమీకరించారు. క్రికెట్‌కు మతం రంగు పులమడం ఆందోళనకరం. ఆటల్లో క్రీడా స్ఫూర్తి, ప్రతిభా పాటవాలు తప్ప మతం ఎంతమాత్రం ఉండదని విరాట్ కోహ్లీ, మహ్మద్ షమీ అద్భుత పెర్ఫార్మెన్సే విద్వేషకారులకు తిరుగులేని జవాబు. కోహ్లీ అత్యధిక సెంచరీలు చేసి సరికొత్త రికార్డు నెలకొల్పారు. టోర్నీ ఆఫ్‌ది ప్లేయర్‌గా నిలిచారు. క్రికెట్‌లో రాజకీయ జోక్యం, బెట్టింగ్‌లు పోవాలి. ఏ క్రీడలోనైనా ఒక్కరే గెలుస్తారు. ఇంకొకరు ఓడతారు. అంతమాత్రం చేత తలపడిన ఆటగాళ్లు తక్కువేం కాదు. వరల్డ్‌కప్ టోర్నీ ఇదే చివరిదికాదు. నాలుగేళ్లకోసారి జరిగే ప్రపంచకప్ 2027లో మళ్లీ ఉంటుంది. టీమిండియా లోపాలను అధిగమించి అన్ని హంగులతో సిద్ధం కావాలి. కప్పు సాధించిన ఆస్ట్రేలియా జట్టుకు అభినందనలు. చివరి వరకు పట్టుదలతో ఆడి తామేమీ తక్కువ కాదని నిరూపించిన టీమిండియాకూ దేశ ప్రజలందరూ కృతజ్ఞులు.

మహనీయుల మాట



నాకు జీవితంలో
అనేక సమస్యలున్నాయి.
కానీ అవి నా పెదవులకు తెలియదు.
అవి ఎల్లప్పుడూ నవ్వుతూనే
ఉంటాయి.
- చార్లీ చాప్లిన్

బాధితుల ముసుగులో వలసవాదుల పెత్తనం



"పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదం మద్దతు గనుక లేకపోతే ఇజ్రాయిల్‌లో వలస సామ్రాజ్యవాదం ఉండేదే కాదు. యూదులను శతాబ్దాలపాటు హింసకు, వేధింపులకు గురిచేసిన సామ్రాజ్యవాదులు తాము అంతకాలమూ కొనసాగించిన పాపాన్ని కడిగేసుకోడానికి ఇజ్రాయిల్‌కు మద్దతు కొనసాగిస్తున్నారు. ఆ క్రమంలో పాలస్తీనా ప్రజలను బలి చేస్తున్నారు. ఇజ్రాయిల్ లోని మితవాద శక్తులు చెలాయిస్తున్న వలసవాద సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని సమర్ధించుకోడానికి గతంలో యూదుల మీద సాగిన హింస ఒక సాకుగా ఉపయోగపడుతోంది. ఆ ముసుగులో వాళ్ళు తమ విస్తరణను, వివక్ష పూరిత విధానాలను, జాతుల నిర్మూలనను కొనసాగిస్తున్నారు. పైగా ఇజ్రాయిల్ దుర్మార్గాలను ప్రశ్నించేవారిని "యూదు వ్యతిరేకులు"గా ముద్ర వేస్తున్నారు. ఆ నాటి నాజీలు ప్రదర్శించిన యూదు వ్యతిరేకతతో సరిపోల్చుతున్నారు."



ప్రభాత్ పట్నాయక్

వలస విధానం 18, 19 శతాబ్దాల్లో రెండు వేర్వేరు పద్ధతుల్లో తలెత్తింది. వీటిలో మొదటిది స్థాపిత కేంద్రీకృత పాలనా వ్యవస్థల ద్వారా సంపదలో మిగులును పిండుకోవడం. వలస పాలకులు తాము బలప్రయోగాల ద్వారా ఆక్రమించుకున్న దేశాల్లో ...అక్కడ ఉన్న పాత పాలకుల స్థానంలో కొత్తగా తమ వలస పాలనను నెలకొల్పడం ఈ పద్ధతిలో కనిపిస్తుంది. ఈ పద్ధతికి భారతదేశం సరైన ఉదాహరణగా నిలుస్తుంది. స్థానికంగా ఉన్న చేతివృత్తులను దెబ్బ తీసి యూరోపియన్ ఉత్పత్తులకు మార్కెట్‌ను కల్పించడంతోబాటు తమ దేశాలకు కావలసిన సరుకులను ఇక్కడినుంచి కొల్లగొట్టి తరలించుకుపోవడం ఈ పద్ధతి సారాంశం. మనవంటి దేశాలలో అప్పటికే గణనీయంగా జనాభా నివసిస్తోంది గనుకను, ఇవి ఉష్ణ మండల ప్రాంతాలు అవడం చేతను శీతల ప్రదేశాల్లో జీవించే యూరోపియన్ ప్రజలు ఇక్కడికి చాలా తక్కువ సంఖ్యలోనే వలసలు వచ్చారు.

ఇక రెండో పద్ధతి-ఇతర భూభాగాలను ఆక్రమించుకుని, అక్కడి స్థానిక ప్రజానీకాన్ని వెళ్ళగొట్టి సంపన్న యూరోపియన్ దేశాల నుండి జనాలు వలసలు వచ్చి ఆక్రమించుకోవడం. ఈ పద్ధతికి సరిగ్గా అతికే ఉదాహరణ అమెరికా దేశం. సంపన్న దేశాల నుండి వలసలు వచ్చి స్థానికులను తరిమివేసి వారి సంపదను స్వాధీనం చేసుకోవడం ఈ పద్ధతిలోని ప్రధాన అంశం.

మొదటి పద్ధతిని "కొల్లగొట్టే సామ్రాజ్యవాదం" అని, రెండో పద్ధతిని "వలస వచ్చిన సామ్రాజ్యవాదం" అని నేనంటాను.

మొదటి పద్ధతిలో తాము స్వాధీనం చేసుకున్న భూభాగం నుండి సంపదను కొల్లగొడితే, రెండో పద్ధతిలో ఏకంగా ఆ భూమినే తమ స్వంతం చేసుకున్నారు. మొదటి పద్ధతిలో భూమి మీద శ్రమ చేయడానికి స్థానిక ప్రజానీకం అవసరమౌతారు. ఆ భూమి మీద వచ్చిన సంపదలో గరిష్ట భాగాన్ని గనుక సామ్రాజ్యవాదులు కొల్లగొడితే అప్పుడు స్థానిక ప్రజలు తిండి లేక మాడిపోతారు. బ్రిటిష్ పాలనలో భారతదేశంలో ఇదే జరిగింది. వరసగా కరువులతో ప్రజలు నానా అగచాట్లూ పడ్డారు. ఐతే, తాము కొల్లగొట్టడానికి కావలసిన సంపదను ఉత్పత్తి చేసేందుకు కొంతమందైనా స్థానిక ప్రజలు బతికివుండాలి గనుక బ్రిటిష్ ప్రభుత్వం ఆ కరువు సమయాల్లో కొన్నైనా సహాయ చర్యలు చేపట్టింది. అదే రెండో పద్ధతిలోనైతే ఆ విధంగా స్థానిక ప్రజలను బతికించి వుంచవలసిన అవసరం లేదు. వలసవచ్చిన వారి సంఖ్య తగినంతగా ఉంటే పని చేసేందుకు మనుషులకోసం వెతుక్కోనవసరమే లేదు. అందుచేత వలసవచ్చిన సామ్రాజ్యవాదులు స్థానిక జాతులను పూర్తిగా నిర్మూలించడానికే పూనుకున్నారు.

ఇలా వలసవచ్చి కొత్త ప్రాంతాల్లో స్థిరపడిన సామ్రాజ్యవాదులు తమ ఆధీనంలోకి అదనపు భూభాగాలను తెచ్చుకునేందుకు విస్తరణకు పూనుకున్నారు. ఇక ఆక్రమించుకోడానికి భూభాగం మిగలనప్పుడో లేదా పొరుగున మరొక బలమైన రాజ్యం ఉన్నప్పుడో మాత్రమే వాళ్ళ విస్తరణ ఆగింది.

ఇదంతా గతంలో ఎప్పుడో జరిగిపోయినది కదా అని ఎవరైనా మామూలుగా అనుకుంటారు. ఇంకా వలసపాలన అనేది ఎక్కడుంది అని కూడా అనుకోవచ్చు. కాని పెట్టుబడిదారీ దశలో సామ్రాజ్యవాదం వాస్తవంగా ఉనికిలో ఉంది. అందుచేత మనం ఆ విధమైన పొరపాటు అభిప్రాయానికి రాకూడదు. వర్తమాన కాలంలో వలస సామ్రాజ్యవాదానికి గట్టి ఉదాహరణ ఇజ్రాయిల్. శతాబ్దాలపాటు యూదులు మైనారిటీలుగా వేధింపులకు, హింసకు గురయ్యారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో వారిమీద సాగిన హింస పరాకాష్టకు చేరింది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి కాందిశీకులుగా యూదులు పాలస్తీనాకు వలసవచ్చి ఇజ్రాయిల్ పేరుతో యూదురాజ్యాన్ని 1948లో ఏర్పాటు చేసుకున్నారు. ఐతే అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రత్యేక శ్రద్ధతో అందించిన తోడ్పాటును ఉపయోగించుకుని ఇజ్రాయిల్‌లో అధికారం చెలాయించిన మితవాద ప్రభుత్వాలు వేధింపులకు గురైన కాందిశీకులకు ఆశ్రయంగా మొదలైన ఇజ్రాయిల్ ను ఆధునిక వలస సామ్రాజ్యవాదానికి నమూనాగా మార్చివేశారు. వలసవచ్చిన సామ్రాజ్యవాదుల తరహాలోనే ఇజ్రాయిల్‌లో సాయుధులైన బృందాలు తమ ఆక్రమణలోకి అదనపు భూభాగాలను తెచ్చుకునేందుకు పూనుకున్నాయి. వెస్ట్‌బ్యాంక్, గాజా వంటి కొత్త ప్రాంతాలను ఆక్రమించుకోడానికి పూనుకోడమే గాక అక్కడ ఉన్న జాతులను నిర్మూలించడానికి తయారౌతున్నాయి.

ఈ "వలసవాద సామ్రాజ్యవాదం" వర్తమాన సామ్రాజ్యవాద దశలో అత్యంత క్రూరమైన, దూకుడు కలిగిన భాగంగా ఉంది. పైగా తన దుర్మార్గాన్ని అది గత కాలంలో తమపై సాగిన హింస, వేధింపుల సాకుతో సమర్ధించుకుంటోంది. అందుచేత ఈ తరహా వలసవాద సామ్రాజ్యవాదాన్ని నిలవరించాలి. కేవలం పాలస్తీనా ప్రజల కోసమే గాక యావత్ ప్రపంచ ప్రయోజనాల రక్షణ రీత్యా ఇది అత్యవసరం. కేవలం ప్రపంచ ప్రజానీకపు ఒత్తిడితోనే ఇది సాధ్యపడుతుంది.

వలసవాదుల పాలన ప్రత్యేక లక్షణం జాతి వివక్షత. తమ ఆక్రమణలో ఉన్న ప్రతీ నగరంలోనూ రెండు భాగాలు ఉంటాయి. ఒక భాగంలో అధికారం చెలాయించేవారు, వారితోబాటు వలసవచ్చిన కొద్దిమంది ప్రజలు నివసిస్తారు. రెండో భాగంలో సామాన్య, స్థానిక ప్రజలు ఉంటారు. ఇప్పుడు ఇజ్రాయిల్ ఆక్రమణలో ఉన్న భూభాగాల్లోనూ అదే పరిస్థితి ఉంది. జాతి వివక్షత అక్కడ తాండవమాడుతోంది.

పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదం మద్దతు గనుక లేకపోతే ఇజ్రాయిల్‌లో వలస సామ్రాజ్యవాదం ఉండేదే కాదు. యూదులను శతాబ్దాలపాటు హింసకు, వేధింపులకు గురిచేసిన సామ్రాజ్యవాదులు తాము అంతకాలమూ కొనసాగించిన పాపాన్ని కడిగేసుకోడానికి ఇజ్రాయిల్‌కు మద్దతు కొనసాగిస్తున్నారు. ఆ క్రమంలో పాలస్తీనా ప్రజలను బలి చేస్తున్నారు. ఇజ్రాయిల్ లోని మితవాద శక్తులు చెలాయిస్తున్న వలసవాద సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని సమర్ధించుకోడానికి గతంలో యూదుల మీద సాగిన హింస ఒక సాకుగా ఉపయోగపడుతోంది. ఆ ముసుగులో వాళ్ళు తమ విస్తరణను, వివక్ష పూరిత విధానాలను, జాతుల నిర్మూలనను కొనసాగిస్తున్నారు. పైగా ఇజ్రాయిల్ దుర్మార్గాలను ప్రశ్నించేవారిని "యూదు వ్యతిరేకులు"గా ముద్ర వేస్తున్నారు. ఆ నాటి నాజీలు ప్రదర్శించిన యూదు వ్యతిరేకతతో సరిపోల్చుతున్నారు.

గతంలో యూదులపై సాగిన హింస, వేధింపులు సామ్రాజ్యవాదులకు, మితవాద శక్తులకు ఇప్పుడు ఒక సాకుగా ఉపయోగపడుతున్నాయి. గాజాలో సామాన్య ప్రజానీకం మీద ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దారుణాలు కళ్ళెదురుగా కనిపిస్తున్నాయి. వాటిని వ్యతిరేకిస్తూ పాలస్తీనా ప్రజానీకానికి సంఘీభావంగా వివిధ పెట్టుబడిదారీ దేశాల్లో తలపెట్టిన నిరసన కార్యక్రమాలను నిషేధించడానికి ఒక సాకుగా ఆ ప్రదర్శనలు "యూదు వ్యతిరేకత" తో కూడుకునివున్నాయని సామ్రాజ్యవాద ప్రభుత్వాలు ఆరోపిస్తున్నాయి. అటువంటి నిషేధాలతో పాలస్తీనా సంఘీభావ ప్రదర్శనలు ఆగిపోలేదు. లండన్ లో జరిగిన ఒక ప్రదర్శన విషయంలో పోలీసులు పాలస్తీనా పట్ల పక్షపాత వైఖరిని ప్రదర్శించారంటూ విమర్శించిన బ్రిటిష్ హోంశాఖ మంత్రి సుయెల్లా బ్రేవర్‌మాన్ తన పదవినే కోల్పోవలసివచ్చింది.

ఇజ్రాయిల్‌కు సామ్రాజ్యవాదులు మద్దతు కొనసాగించడానికి ఇంకో కారణం ఉంది. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలు వలసవాద సామ్రాజ్యవాదాన్ని అమలుచేయడం ద్వారానే ఉనికిలోకి వచ్చాయి. ఆ కాలంలో అవి ఆక్కడి స్థానిక జాతుల నిర్మూలనకు నిర్దాక్షిణ్యంగా పూనుకున్నాయి. అదే పనికి ఇప్పుడు తమకు అత్యంత అభిమాన పాత్రురాలైన ఇజ్రాయిల్ పూనుకుంటోంది. అటువంటప్పుడు దానికి తమ సమర్ధన తెలపకుండా ఎలా ఉండగలుగుతాయి?

అన్నింటికన్నా ముఖ్యమైనది ఇంకో కారణం ఉంది. పశ్చిమ ఆసియా ప్రాంతంలో తమకు నమ్మినబంటులాగా ఇజ్రాయిల్ ఇప్పుడు తయారైంది. ఒకప్పుడు అరబ్ ప్రాంతంలో కమ్యూనిజం బలమైన శక్తిగా ఉండేది. దానిని దెబ్బతీసి తన ఆధిపత్యాన్ని నిలుపుకోడానికి సామ్రాజ్యవాదం ఇస్లామిక్ మతోన్మాద శక్తులను బలపరచింది (వాటిలో ఒకప్పుడు హమాస్ కూడా ఉండేది). ఇజ్రాయిల్‌కు సాయుధ తోడ్పాటును అందించడం కూడా ఆ వ్యూహంలో భాగమే. ఒకపక్క ఇజ్రాయిల్ గాజా ప్రాంతంలో నరమేధాన్ని కొనసాగిస్తున్నా, ఐరాస భద్రతామండలి సమావేశాల్లో ఇజ్రాయిల్ తక్షణమే కాల్పుల విరమణ పాటించాలన్న తీర్మానానికి అమెరికా వ్యతిరేకంగా ఓటు చేయడంలో ఆశ్చర్యమేమీ లేదు. "మానవతా దృక్పథంతో వ్యవహరించి" ఇజ్రాయిల్ తన దాడుల మధ్య కొద్ది విరామం పాటించాలని మాత్రం అమెరికా కోరింది! బహుశా అమెరికా దృష్టిలో మానవతా దృక్పథం అంటే కాల్పులలో మరణించినవారి మృతదేహాలను, గాయపడిన ప్రజలను వేరే చోట్లకు తరలించడానికి అప్పుడప్పుడు కాల్పులను ఆపడమే కాబోలు.

గాజా వంటి ప్రాంతాలను బహిరంగ చెరసాలలుగా ఎంతోకాలం పాటు కొనసాగించడానికి ఇజ్రాయిల్ అంత సుముఖంగా ఉంటుందని భావించలేం. పాలస్తీనా ప్రజల ఉనికే తమ భద్రతకు ముప్పు అని ఇజ్రాయిల్ భావిస్తోంది. అందుచేత ఇజ్రాయిల్ దూకుడు ఇలానే కొనసాగితే అది పాలస్తీనా జాతి మొత్తాన్ని తుడిచిపెట్టేవరకూ ఆగదు. ఇజ్రాయిల్‌కు చెందిన నిర్మాణ సంస్థలు తమ వద్ద పని చేస్తున్న పాలస్తీనీయుల స్థానే భారతీయ కార్మికులను నియమించాలని కోరుతున్నాయి. అంటే మూడవ ప్రపంచదేశాల్లో భారీగా నిరుద్యోగులు ఉన్నంత కాలమూ పాలస్తీనా ప్రజలను గాని, మరేదైనా జాతి ప్రజలను గాని నిర్మూలించడం సామ్రాజ్యవాదులకు పెద్ద ఇబ్బంది కలిగించదు.

ఈ "వలసవాద సామ్రాజ్యవాదం" వర్తమాన సామ్రాజ్యవాద దశలో అత్యంత క్రూరమైన, దూకుడు కలిగిన భాగంగా ఉంది. పైగా తన దుర్మార్గాన్ని అది గత కాలంలో తమపై సాగిన హింస, వేధింపుల సాకుతో సమర్ధించుకుంటోంది. అందుచేత ఈ తరహా వలసవాద సామ్రాజ్యవాదాన్ని నిలవరించాలి. కేవలం పాలస్తీనా ప్రజల కోసమే గాక యావత్ ప్రపంచ ప్రయోజనాల రక్షణ రీత్యా ఇది అత్యవసరం. కేవలం ప్రపంచ ప్రజానీకపు ఒత్తిడితోనే ఇది సాధ్యపడుతుంది. కొలంబియా, బొలీవియా, దక్షిణాఫ్రికా తదితర దేశాలు ఇప్పటికే ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలు తెంచుకున్నాయి. పాలస్తీనా ప్రజలకు మద్దతుగా ప్రపంచమంతటా ప్రజాభిప్రాయం వ్యక్తమౌతోంది. పలు సంపన్న పశ్చిమ దేశాల్లో పాలస్తీనా సంఘీభావ ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఈ ప్రదర్శనల్లో ఇటీవల కాలంలో ఎన్నడూ చూడనంత పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొంటున్నారు. స్థానికంగా ఉంటున్న యూదుప్రజలు సైతం ఈ ప్రదర్శనలకు మద్దతు పలుకుతున్నారు. ఇజ్రాయిల్ మారణకాండను ఖండిస్తున్నారు. వెల్లువెత్తుతున్న ఈ ప్రపంచవ్యాప్త ప్రతిఘటన మీద పాలస్తీనా ప్రజల భవిష్యత్తు మాత్రమే గాక యావత్ ప్రపంచ ప్రజల భవిష్యత్తు కూడా ఆధారపడి వుంది.

(స్వేచ్ఛానుసరణ)

ఒక 'దేశద్రోహి' భారతీయురాలి క్రికెట్ కామెంటరీ



మౌమితా ఆలం

అది 1999 సంవత్సరం జూన్ నెల. బలవంతంగా సైకిలేసుకుని జోర్ పాక్రి చేరుకుని, ఆ రోజుకి మొదటిదీ, ఆఖరుదీ ఐన ఆ బస్సెక్కాను. ఆ రోజు బడికి వెళ్లాలనిపించలేదు. కానీ ఇంటి వాళ్ళ ఒత్తిడి వల్ల బయల్దేరాను. ఆ రోజు ప్రపంచ కప్ మ్యాచ్. అదీనూ భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్. తొమ్మిది ఐదుకి బస్సు కదిలింది. బస్సు కదలగానే రోజువారీ సంభాషణ మొదలైంది. ఆ రోజుల్లో ఎవరి దగ్గరా మొబైళ్ళు గానీ, హెడ్‌ఫోన్‌లు గానీ ఉండేవి కావు. అందుకే రోజువారీ బస్సు ప్రయాణం ప్రయాణీకుల రకరకాల సంభాషణలతో బిజీగా సాగేది. ఒకే ఒక్క బస్సు కనుక రద్దీగా ఉండేది. రోజూ ఎవరి ఒడిలోనో కూర్చోని ప్రయాణించాల్సిందే. కానీ ఆ రోజు మాత్రం సీటులో కూర్చునే భాగ్యం దొరికింది. ఒకటోది వరల్డ్ కప్, ఆపై హై ఓల్టేజీ మ్యాచ్ కావడంతో క్రికెట్‌తోనే ఆ రోజు చర్చ మొదలైంది. ఎవరు గెలుస్తారు, ఎవరు ఓడుతారు అనే చర్చ జరుగుతోంది. "ఈ రోజు పాకిస్తాన్‌తో ఆట! అజహర్ (అప్పటి భారత క్రికెట్ జట్టు కెప్టెన్) కావాలనే ఓడిపోతాడు" కామెంట్ చేసింది ఓ పెద్దమ్మ. నా వైపు తిరిగి, "ఏం చిట్టెమ్మా, నువ్వు ఈ రోజు పాకిస్తాన్ సపోర్టరువి కదా?" అంది.

అది విన్నాక అలా కాసేపు ఆమెను తదేకంగా చూస్తుండిపోయాను. షేన్ వార్న్ బౌలింగ్ చేసేటప్పుడు వికెట్ పడకుండా వుండాలని మూఢనమ్మకంతో, తలుపు దగ్గర ఓ రకపు భంగిమలో నిలబడి ఉండేదాన్ని. బిగ్ బబుల్ కొనుక్కుంటూ భారత క్రికెట్ జట్టు ఆటగాళ్ల ఫొటోలను సేకరించిన ఓ స్నేహితురాలి నుండి ఫోటో ఒకటి సంపాదించడానికి తెగ ఆశ పడ్డదాన్ని. ఇంట్లో టీవీ లేకపోవడంతో పక్కింటి వాళ్ళ చెక్క గోడ కన్నం లోంచి భారత జట్టు గెలుపును తిలకించడం కోసం గంటల పాటు దోమల కాట్లు భరించినదాన్ని. భారత్ ఓడిపోవడంతో వెక్కి వెక్కి ఏడుస్తూ నిద్రపోయినదాన్ని. ఆ పెద్దావిడ గారి ఈ ఒక్క వ్యాఖ్య నన్ను ధబేల్ మని వాస్తవ ప్రపంచంలోకి తోసేసింది. మిగిలిన దారంతా నేను ఎలాగోలా కన్నీళ్లను ఆపుకుని బడికి చేరుకున్నాను. నాకు రాజకీయాలన్నా, మతమన్నా అంతగా తెలిసే వయసు కాదు. కానీ అజహర్, నేనూ ఒకటేనని ఆనాడు అర్ధమైంది. అజహర్ పాకిస్తాన్‌ను గెలిపిస్తాడు, నేనేమో పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తాను! అదన్నమాట! అంతేతప్ప, భారత్ సపోర్టర్‌గా ఉండే హక్కు నాకు లేదా?

రోజూ మ్యాచ్‌కి ముందు ఖుదాను వేడుకునేదాన్ని. దాతాబాబా దర్గాకు పోయి మొక్కుకునేదాన్ని. ఆ రోజు స్కూల్ నుంచి తిరిగి వస్తూ, బస్సులో, ఆ పై వ్యానులో, ఆ తర్వాత సైకిల్‌పై పడమర దిక్కుగా వెళ్తూ మళ్లీ మళ్లీ మనసులో మొక్కుకుంటూనే ఉన్నా. ఎప్పటిలా కాకుండా కొంచెం ఎక్కువ సార్లే మొక్కుకున్నా. ఒకటి, లోడ్‌షెడ్డింగ్ కాకూడదు. మా పేటలో ఒకసారి లోడ్ షెడ్డింగ్ అయితే మళ్లీ రెండు రోజులకి గానీ కరెంటు రాదు. రెండు, టీవీ ఉన్న ఇంటి వారు నన్ను టీవీ చూడనివ్వాలి. మూడు, ఇండియా గెలవాలి. కానీ జూన్ నెలలోని ఆ రోజున అదనంగా మరికొన్ని మొక్కులు మొక్కుకున్నా. భారత్ గెలవాలి, దాంతో పాటుగా అజహర్ తప్పనిసరిగా పరుగులు సాధించాలి. ఇక భారత్ గెలిస్తే దర్గాలో కొవ్వొత్తి వెలిగించి, కొంత డబ్బు ముడుపు కూడా చెల్లిస్తానని ప్రత్యేకంగా మొక్కుకున్నాను. పొద్దుటి పెద్దమ్మ మాటలు గుర్తుకొచ్చి సైకిల్ హ్యాండిల్‌ని చేతులతో గట్టిగా పట్టుకుని నిస్సత్తువగా ఉన్న కాళ్ళతో తొక్కుతూ వచ్చాను. పదే పదే అల్లా నామాన్ని నూట ఒక్క సార్లు తలచుకున్నాను. లెక్క తప్పిందని మళ్లీ తలచుకున్నాను. ఈ రోజు మ్యాచ్‌లో నేనూ, అజహర్ ఒకవైపైతే ఆ పెద్దమ్మ మాటలు మరో వైపు. భారత్ నా జట్టు అని నిరూపించాలి నేడు. నేను వేరే జట్టుకు చెందినదాన్ని కాదని చాటి చెప్పాలి. ఇది నా విధేయతకు సంబంధించిన సమస్య. నా జీవన్మరణ సమస్య. అయితే అప్పట్లో దేశద్రోహి అనే పదం ఎవరి బుర్రల్లోకీ ఎక్కలేదు. "దేశ ద్రోహి" అన్న పదం అప్పటికింకా అంత చౌకబారుది కాలేదు.

ఆ రోజు మ్యాచ్‌లో ఇండియా తొలుత బ్యాటింగ్ చేసింది. అజహర్ రెండో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడయ్యాడు.



భారత్ ఇన్నింగ్స్ పూర్తవగానే లోడ్ షెడ్డింగ్ అయింది. ఇక కరెంటు లేదు. మ్యాచ్ స్కోరు తెలియక రాత్రంతా ఉస్సూరుమని గడిపాను. తెల్లారగానే, మా వాడలోని ఆఖరు ఇంటికి లగెత్తాను. ఆ ఇంటాయన రేడియో వినేవాడు. భారత్ గెలిచిందనీ, అజహర్ పరుగులు సాధించాడనీ విన్నాక కన్నీళ్లు వచ్చాయి. కానీ ఆనాటి ఆ బస్సు ప్రయాణం నా లోకాన్నే మార్చేసింది. అనేక వైవిధ్యాలున్న ఈ భారతదేశంలో క్రికెట్ దేవుడు అధిక సంఖ్యాకుల దేవుడే అనీ, నాలాంటి భక్తురాలు తన భక్తిని మళ్ళీ మళ్ళీ నిరూపించుకుంటూ అలిసిపోవలసిందేననీ క్రికెట్ పిచ్చి ఉన్న నాకు మెల్లమెల్లగా అర్ధమైంది.

పాకిస్తాన్ ఓడిపోయింది. దేవుడు ఆ రోజు నా రెండు విన్నపాలు విన్నాడు. మరో రెంటిని లెక్కచేయలేదు. భారత్ ఇన్నింగ్స్ పూర్తవగానే లోడ్ షెడ్డింగ్ అయింది. ఇక కరెంటు లేదు. మ్యాచ్ స్కోరు తెలియక రాత్రంతా ఉస్సూరుమని గడిపాను. తెల్లారగానే, మా వాడలోని ఆఖరు ఇంటికి లగెత్తాను. ఆ ఇంటాయన రేడియో వినేవాడు. భారత్ గెలిచిందనీ, అజహర్ పరుగులు సాధించాడనీ విన్నాక కన్నీళ్లు వచ్చాయి. కానీ ఆనాటి ఆ బస్సు ప్రయాణం నా లోకాన్నే మార్చేసింది. అనేక వైవిధ్యాలున్న ఈ భారతదేశంలో క్రికెట్ దేవుడు అధిక సంఖ్యాకుల దేవుడే అనీ, నాలాంటి భక్తురాలు తన భక్తిని మళ్ళీ మళ్ళీ నిరూపించుకుంటూ అలిసిపోవలసిందేననీ క్రికెట్ పిచ్చి ఉన్న నాకు మెల్లమెల్లగా అర్ధమైంది. ఆ తర్వాత 9/11 సంఘటన! కేవలం పొడుగాటి గడ్డం ఉన్న కారణంగా ఒక ఉపాధ్యాయుడిని చాలా ప్రతిభావంతులైన విద్యార్థులు సైతం ఒసామా బిన్ లాడెన్ అని ఆటపట్టించడం, ముస్లింలు మాత్రమే ఉగ్రవాదులని వినీ వినీ నేనో తెలివైన నిర్ణయం తీసుకున్నాను. ఏ టీమును సపోర్టు చేస్తే దేశద్రోహి అన్న అపకీర్తి రాదో, ప్రతి రోజూ భక్తిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉండదో అటువంటి టీమును ఎంచుకున్నాను. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు అభిమానిగా మారిపోయాను. అవును, 2003 ప్రపంచ కప్‌లో జోహన్నెస్ బర్గ్‌లో పాంటింగ్ సెంచరీ దంచేసినప్పుడు, డామియన్ మార్టిన్ అంకితభావంతో కూడిన నావికుడిలా, సాగర సీగల్ పక్షిలా శాంతంగా విక్టరీ ట్రోఫీని ముద్దాడినప్పుడూ నేను ఆస్ట్రేలియన్ సపోర్టరుని. 2011 ప్రపంచకప్‌లో నేను శ్రీలంకకు మద్దతురాలిగా మారాను. ఇండియా గెలుస్తుందని తెలిసి టీవీ ఆఫ్ చేసి నిద్రపోయాను. ఆ తర్వాత ఐపీఎల్ వచ్చింది. ప్రతి ఒక్కరి చేతిలోనూ పెద్ద పెద్ద మొబైల్ ఫోనులు. బంతి బంతికీ జూదం. ఇప్పుడు బెక్హాంకీ, క్రికెట్టు దేవుడికీ మధ్యలో ఆనాటి ఆ బస్సులోని ఆంటీలు అవలీలగా అడ్జస్టు అయిపోగలరు. ఆట మొదలవ్వగానే మార్కెట్‌లోని చీకటి సందుల్లో డబ్బు చేతులు మారిపోయేది. ఇప్పుడు ఆటకు దేవుడు 'పెట్టుబడి' అని తెలిసిపోయింది.

పాఠకులారా ఏమనుకుంటున్నారు? నేను దేశద్రోహినా? ఇప్పుడు నాలాంటి వాళ్లకోసం టక్కున వాడే పదం రెడీగా ఉందని తెలుసు. అందుకే ఇండియా న్యూజిలాండ్ మ్యాచ్ చూస్తున్నప్పుడు, పాత అలవాటు ప్రకారం షమీ చేతి నుంచి క్యాచ్ డ్రాప్ కాగానే నా ఛాతీ వణికింది. క్యాచ్ డ్రాప్ అయ్యీ అవ్వంగానే, 'ఇన్ని క్యాచ్‌లు వదిలితే మీరు ఎలా గెలుస్తారు?' అని మా టీచర్ల ఫేస్‌బుక్ గ్రూప్‌లో ఒక 'సేఫ్ సైడ్' పోస్ట్ వచ్చేసింది. మ్యాచ్ ఓడిపోయుంటే బాహాటంగానే-దేశద్రోహి అనీ, పక్క దేశానికి పొమ్మనీ పిలుపునిచ్చేసేవారు.

ఇప్పుడు షమీ గౌరవగాథను చూసి ఆనందిస్తున్న ప్రజలు రేపు ఆయన్ను గెస్టపో దళాల నుండి రక్షిస్తారా? అయితే, ఇక్కడ గెస్టపోకు బదులు వేరే కొత్త పదం రావచ్చు. ఉదాహరణకు, అలీగఢ్‌ను హరిగఢ్‌గా మార్చినట్టు. షమీ కోసం మరో వేరియన్ ఫ్రై (యూదులు కొందరిని కాపాడిన అమెరికన్ జర్నలిస్టు-అనువాదకుడు) వస్తుందా? నమ్మకం లేదు. భారతదేశంలో ఫాసిజం పెరుగుదల సంకేతాలు చాలా స్పష్టంగా ఉన్నాయని చోమ్‌స్కీ నుండి అభిజిత్ వినాయక్ బెనర్జీ వరకు అందరూ అంటున్నారు.

ఉత్తరప్రదేశ్‌లో కేవలం పాలస్తీనాకు మద్దతుగా వాట్సాప్ స్టేటస్ పోస్ట్ చేసినందుకు ఇద్దరు ముస్లిం స్కాలర్ల కోసం పోలీసులు వెతుకుతున్నారు. కానీ అదే ఉత్తరప్రదేశ్‌లో బజరంగ్ దళం ఎలాంటి ప్రభుత్వ అవరోధం లేకుండా ఇజ్రాయిల్‌కు మద్దతుగా నిర్భయంగా కవాతు చేసింది. పాలస్తీనాకు మద్దతుగా పోస్ట్ చేసినందుకు యోగి రాష్ట్రమే కాదు, కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో కూడా ఆలం నవాజ్ అనే ప్రభుత్వ ఉద్యోగి అరెస్టయ్యారు. గాజాలో ఇజ్రాయిల్ మారణహోమం గురించి ఏదైనా పోస్ట్ చేస్తే ట్రోలింగ్ ప్రారంభమవుతుంది. తాజా వార్తల ప్రకారం, కాశ్మీర్‌లోని జామా మసీదులో శుక్రవారం ప్రార్ధనలకు అనుమతి ఇవ్వడం లేదు. పాలస్తీనాకు మద్దతుగా మసీదుల్లో ప్రార్ధనలు చేయకుండా ఢిల్లీలోని మసీదు ఇమామ్‌లపై నిషేధం విధిస్తున్నట్లు మక్తూబ్ మీడియా పేర్కొంది!

కాబట్టి ఇక నమ్మకం లేదు. షమీ ప్రతి రోజూ నిరూపించుకోవాలి. ప్రపంచ కప్ ఫైనల్లోనూ దేశభక్తి నిరూపించుకోవాలి. బహుశా టోర్నమెంటులో బంగారు కప్ గెలిచాక కూడా నిరూపించుకుంటూ ఉండాల్సిందే. పేరు భారం అనేది చాలా గొప్ప భారం. ఒక నిర్దిష్ట మతానికి చెందిన వ్యక్తులు ఈ భారానికి బాధితులు. వారు ఎంత ప్రయత్నించినా, మెజారిటీ ప్రధాన స్రవంతి వెలుపలే వారి స్థానం. మోడీ హయాంలో ఇప్పుడు ఒక సంచలన పదం ఉంది 'దేశద్రోహి' అన్నది! కానీ విని విని ఒకనాటికి అలవాటైపోతుంది తమ్ముళ్ళూ. మీకు ఇష్టమొచ్చినన్ని సార్లు అనుకోండి!

(మౌమితా ఆలం పశ్చిమ బెంగాల్, జల్పాయిగురి జిల్లాకు చెందిన కవయిత్రి, ఉపాధ్యాయురాలు. 'గ్రౌండ్ జీరో' పత్రిక సౌజన్యంతో స్వేచ్ఛానువాదం: బాలాజీ (కోల్‌కొతా)

★

జనవాక్యం

యజ్ఞ యాగాలు...వారి కోసమే!

నిన్న క్రికెట్ గెలవాలని దేశంలో కొంతమంది యజ్ఞయాగాలు నిర్వహించారు. చివరికి ఇండియా ఓడిపోయింది. యజ్ఞయాగాల ఫలితం ఏమైంది? ఆలోచించండి. కార్తీక సోమవారం పేరుతో పురోహితులు రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. సముద్ర స్నానాలు, చండీయాగాలు, మహా చండీ యాగాలు అంటూ ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితం..పురోహితులకు భారీ సంభావనలు. ఈ రోజు శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రపంచం ఎంతో ముందుకి పోతోంది. కానీ మన ఆలోచనలు మాత్రం తాతల కాలంలోనే ఉన్నాయి. మన ఆలోచనలు మారాలి. ఆచారాల పేరుతో, మన సంస్కృతి పేరుతో వెనక్కి పోవటాన్ని ఆపాలి. శాస్త్ర సాంకేతిక రంగాలను ఉపయోగిస్తూ ముందుకి పోదాం. అదే హేతువాద ఆలోచన. ఈ మధ్య ముఖ్యమంత్రులు కెసిఆర్, జగన్ యజ్ఞయాగాలు ప్రజాధనంతో చేస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. స్వతంత్ర పోరాటంలో ఆ రోజు ఎవరూ స్వతంత్రం కోసం గుళ్ల చుట్టూ తిరగలేదు. పట్టుదలతో పోరాటం చేశారు. ఆ స్ఫూర్తి ప్రజలలో రావాలి. చినజియ్యరు, స్వరూపానంద ఇప్పటివరకు ఎన్నో యాగాలు చేశారు. బేతాళ మాంత్రికులు పార్లమెంటు భవనం ప్రారంభ సందర్భంలో పార్లమెంటు భవనంలో పూజలు చేశారు. ఇలాంటి వాటి వలన వారికి భారీగా సంభావనలు ముట్టాయి తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు. ఇది పూర్తిగా దేశ లౌకికవాదానికి, వారు ప్రమాణం చేసిన రాజ్యాంగానికి వ్యతిరేకం. కనుక శాస్త్రీయ ఆలోచనని పెంపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

- నార్నె వెంకట సుబ్బయ్య,
ఎ.పి హేతువాద సంఘం అధ్యక్షుడు.

సుస్థిర జీవనోపాధి కల్పనే లక్ష్యంగా ముందుకెళ్లాలి

- మెప్మా మిషన్ డైరెక్టర్ వి విజయలక్ష్మి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మహిళలందరూ సుస్థిర జీవనోపాధి కల్పించడమే లక్ష్యంగా స్వయం ఉపాధితో ముందుకు వెళ్లాలని మెప్మా మిషన్ డైరక్టర్ వి విజయలక్ష్మి తెలిపారు. వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో పట్టణ సమాఖ్యల్లో ఎంపిక చేసిన సంఘ సభ్యులకు సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుపై నాలుగురోజుల పాటు జరిగే శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో మహిళలందరికీ స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో పట్టణ సమాఖ్యలకు చెందినవారి నుండి ఒక్కొక్కరు చొప్పున ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో పట్టణ ప్రగతి యూనిట్లు అనే పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఈ సందర్భంగా విజయలక్ష్మి పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు నాలుగు రోజుల పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని కెఎల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 20 నుండి 23 వరకు జరిగే తరగతుల్లో మహిళలకు కంప్యూటర్‌పై ఎంబ్రాయిడరీ, పేపరు విస్తళ్లు, గుడ్డ సంచులు, సంచులపై అచ్చులు వేయడం, ఆర్టిఫిషియల్ నగల తయారీ, కర్పూరం, దీపం వత్తులు, సాంబ్రాణి, కారం, మసాల పొడుల తయారీపైన ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎస్ఎంసి లలితశ్రీ , ఎడ రామాంజనేయులు, ఎస్ఎంఎం శ్రీనివాస్, కెఎల్‌యు వైస్ చాన్సలర్ డాక్టర్ జి పార్ధసారధివర్మ తదితరులు పాల్గొన్నారు.

కులగణనతోనే పథకాలు

- సర్వే వివరాలకు 'సైబర్' భద్రత
- ఐదు సచివాలయాల్లో పైలట్ సర్వే
- 8 శాఖలతో రాష్ట్రస్థాయి మానటరింగ్ కమిటీ
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రణాళికా శాఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభంకానున్న కులగణన కేవలం కులాలకు సంబంధించి మాత్రమే కాకుండా రానున్న కాలంలో పలు సంక్షేమ పథకాల అమలుకు కూడా ఉపయోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా ప్రణాళికాశాఖ సోమవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో మరిన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇప్పటికే నవరత్నాల ద్వారా 8.22 కోట్ల లబ్ధిదారుల ఖాతాల్లోకి 2.37 లక్షల కోట్లను నేరుగా నగదు బదిలీ చేసినట్లు పేర్కొన్న ప్రణాళిక శాఖ ఒక్కో లబ్ధిదారుడు ఒకటి కన్నా ఎక్కువ లబ్ధి పొందినట్లు గుర్తు చేసింది. ఇటువంటి పథకాల పంపిణీల్లో ఇంకా కొన్ని చోట్ల గ్యాప్‌లు ఉన్నట్లు భావిస్తున్న నేపథ్యంలో తాజా కులగణనను ఈ అంతరాన్ని తగ్గించేందుకు కూడా ఉపయోగించుకోనున్నట్లు ప్రణాళిక శాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొనడం గమనార్హం.

సామాజిక-ఆర్థిక సర్వేతో

ప్రస్తుత కులగణనను సామాజిక-ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాలని కూడా నిర్ణయించినట్లు ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ గణనలో సామాజిక, ఆర్థిక, విద్య, జీవన, ఇతర రంగాల వివరాలు కూడా సమగ్రంగా సేకరించాలని నిర్ణయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సరైన, సమగ్ర వివరాలు లేకపోవడం వల్ల పథకాల పంపిణీలో అంతరాలు ఉన్నట్లు కూడా ఉత్తర్వుల్లో ప్రస్తావించారు.

సమాచార రక్షణతో

ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా సేకరించే ప్రజల వివరాలకు భద్రత కల్పించే విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ యాప్‌ను కోడింగ్- టెస్టింగ్ -సైబర్ సెక్యూరిటీలను ప్రాధాన్యత ఇస్తూ తయారు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర, కేంద్ర చట్టాల విధానం మేరకే ఉంటాయని స్పష్టం చేశారు. సర్వే నేపథ్యంలో ఇళ్లలో ఎవరూ లేకపోయినా, వేరే ప్రాంతాలకు వెళ్లిన వారు, లేదా అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో ఉన్న వారి వివరాలను ఆన్‌లైన్‌లోగానీ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారాగానీ సేకరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పైలట్ సర్వే ఆధారంగా...

ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా కులగణనను చేపట్టాలని నిర్ణయించినప్పటికీ ముందుగా ఐదు గ్రామ, వార్డు సచివాలయాల్లోనే ఈ సర్వే పైలట్ ప్రోగ్రామ్‌గా నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో మూడు గ్రామీణ ప్రాంతాల్లో, రెండు పట్టణ ప్రాంతాల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఈ మొత్తం సర్వే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ నోడల్ శాఖగా వ్యవహరించనుంది. ఈ శాఖలో పనిచేసే సచివాలయాల సిబ్బందిని సర్వే వివరాల సేకరణకు ఎన్యూమరేషన్ సిబ్బందిగా వినియోగించనున్నారు. సర్వేకు ముందుగానే ఆయా ప్రాంతాల్లో విస్తృత ప్రచారాన్ని కూడా నిర్వహించాలని, గ్రామాల్లో టామ్‌టామ్ వేయించాలని నిర్ణయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎనిమిది శాఖలతో

గణన కార్యక్రమాన్ని ఎనిమిది శాఖల కమిటీలతో అమలు చేయాలని నిర్ణయించారు. సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ కన్వీనర్‌గా, సచివాలయాల శాఖ, బిసి సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖల డైరెక్టర్లు, పంచాయితీరాజ్ శాఖ, పట్టణాభివృద్ధిశాఖల కమిషనర్లు, ప్రణాళికశాఖ డైరెక్టర్లు సభ్యులుగా రాష్ట్ర కమిటీని ఏర్పాటుచేశారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ పూర్తి పర్యవేక్షణాధికారిగా, జాయింట్ డైరెక్టర్ నోడల్ అధికారిగా ఉంటారు.

ప్రాంతీయ సదస్సుకు దూరంగా ఎమ్మెల్యేలు

- కుల గుణన డేటా ఆధారంగా పథకాల డబుల్ ఎంట్రీలకు చెక్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కుల గణన -2023ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు ఒక వైపు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో స్థానిక ప్రజాప్రతినిధులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా కులగణనకు సంబంధించిన ప్రజల వద్ద నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ప్రాంతీయ దస్సులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈనెల 20న విజయవాడలో ఎన్‌టిఆర్, కృష్ణ, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు సంబంధించిన సదస్సు జరిగింది. ఈ ఐదు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపిలు ముఖ్యంగా బడుగు బలహీనవర్గాలకు చెందిన వారే సదస్సుకు దూరంగా ఉండటంపట్ల రాజకీయవర్గాల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సదస్సుకు బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మినహా మంత్రులెవరూ పాల్గొనకపోవడం కులగణనపై ప్రజాప్రతినిధుల్లో ఎంత చిత్త శుద్ధి ఉందో ఇట్టే అర్థమవుతోంది. సదస్సుకు దూరంగా ఉన్న వారిలో ఉమ్మడి కృష్ణ జిల్లాల్లో జిల్లా మంత్రి జోగి రమేష్, పెనమలూరు , పామర్రు, తిరువూరు, నందిగామ ఎ మ్మెల్యేలు వరుసగా పార్థసారధి, కైలే అనిల్ కుమార్, రక్షణ నిధి, మొండితోక జగన్‌మోహన్‌రావులు ఉన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా విషయానికి వస్తే ఎమ్మెల్యేలు సుచరిత, ఉండవల్లి శ్రీదేవి, అనగాని సత్యప్రసాద్, మంత్రులు మేరుగ నాగార్జున, విడుదల రజని, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ సదస్సుకు దూరంగా ఉన్న వారిలో ఉన్నారు. చిన్న ప్రోగ్రామ్‌కైనా హాజరయ్యే విజయవాడ నగర ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణులు కూడా ప్రాంతీయ సదస్సుకు హాజరుకాక పోవడం చర్చనీయాంశంగా మారింది. ఇది ఇలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 20న ప్లానింగ్ శాఖ విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెంబర్ 17లో నవరత్నాల కింద రాష్ట్ర వ్యాప్తంగా 8.22కోట్ల మంది లబ్ధిదారులకు (ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ప్రయోజనాలు పొందినారు) వారి ఖాతాల్లోకి నేరుగా డిబిటి ద్వారా దాదాపు రూ.2.37లక్షల కోట్ల రూపాయలు నేరుగా బదిలీ చేయబడ్డాయని పేర్కొన్నారు. సామాజిక నిర్మాణం చేయడంతో పాటు ఆర్థికంగా పథకాల ద్వారా నిధులు దుర్వినియోగం కాకుండా కులగణన సర్వే చేయడం జరుగుతుందని ఇందులో పేర్కొన్నారు. గణన పూర్తి అయిన తర్వాత డబుల్ ఎంట్రీల పేరుతో లబ్ధిదారులకు పథకాలపై కోత పడే అవకాశాలు మెండుగా ఉండే అవకాశాలు లేక పోలేదనే చర్చ నడుస్తోంది. ఏది ఏమైప్పటికీ కుల గుణన అమలుపై అధికార పార్టీలోని నేతల్లోని ఏకాభిప్రాయం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం.VII

Ref. No. C1/167/2023 — **Dt. 18-11-2023**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ -25, సబ్ రూల్-1 ననుసరించి)

రూఢి ప్రకటన

ఈక్రింది షెడ్యూలులో నిర్ధిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, సిద్ధారం గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ +41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

గ్రామం: సిద్ధారం — **మండలం: వేలేరుపాడు**

వరుస సంఖ్య	రి.సర్వే. నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	6-9	కుంజ ముత్యాలు తండ్రి లింగయ్య	పుంజ	కుంజ గాంగులు	ఖాళీ స్తలం	ఖాళీ స్తలం	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, పెదురు మట్టి గోడలతో	జామా -1
2	గ్రామ కంఠం	---	6-4	కుంజ లింగయ్య తండ్రి మల్లయ్య	పుంజ	ఖాళీ స్తలం	ఖాళీ స్తలం	గ్రావెల్ రోడ్డు	ఖాళీ స్తలం	పెంకుటిల్లు, వెదురు గోడలు తో	అరటి-1, తాటి -1, జామా -1, మామిడి -4, చింత -1, బొప్పాయి -2, జమాయిల్ -1
3	గ్రామ కంఠం	---	6-1	కుంజ గంగులు తండ్రి మల్లయ్య	పుంజ	ఆసి రాములమ్మ	కుంజ ముత్యాలు	దారి	దారి (గ్రావెల్ రోడ్డు)	పెంకుటిల్లు, వెదురు గోడలు, సి సి ఫ్లోరింగ్, కోళ్ళ పాక	చింత -1, కొబ్బరి -1, అరటి -3, ములగ -1
4	గ్రామ కంఠం	---	2\35	ఆసి రాములమ్మ భర్త వెంకయ్య	పుంజ	పొడియం బుల్లెమ్మ	కుంజ గాంగులు	దారి (కుంజ గాంగులు)	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, పెదురు మట్టి గోడలతో	మామిడి -1
5	గ్రామ కంఠం	---	6\4	వంజం ముత్యాలు తండ్రి ముక్కయ్య	పుంజ	ఖాళీ స్తలం	ఖాళీ స్తలం	ఖాళీ స్తలం	వంజం శ్రీను	తాటాకు ఇల్లు, పెదురు గోడలతో, సి సి ఫ్లోరింగ్, వంట పాక	నిమ్మ -1, కొబ్బరి -2, అరటి -5, మామిడి -1, చింత -1
6	గ్రామ కంఠం	---	6-57	కొవ్వాసి కన్నమ్మ భర్త ముత్యాలు	పుంజ	వంజం రామయ్య	కనుముల రంగమ్మ	ఖాళీ స్తలం	ఖాళీ స్తలం	తాటాకు ఇల్లు, పెదురు మట్టి గోడలతో	---
7	గ్రామ కంఠం	---	6-18	మడివి మల్లమ్మ భర్త సింగరాజు	పుంజ	కబ్బడి సహ దేవ్	దారి	దారి	పొడియం బుల్లెమ్మ	ఐరెన్ షీట్ షెడ్ సిమెంట్ వాల్ తో, సి సి ఫ్లోరింగ్	తాటి -3, సీతాఫలం -1
8	గ్రామ కంఠం	---	6-8	కబ్బడి మంగమ్మ భర్త భీముడు	పుంజ	కబ్బడి ఎర్రయ్య	దారి	గ్రావెల్ రోడ్డు	ఖాళీ స్తలం	తాటాకు ఇల్లు , పెదురు మట్టి గోడలుతో	సీతాఫలం -4, చింత -1
9	గ్రామ కంఠం	---	6-6	కబ్బడి ఎర్రయ్య తండ్రి భీముడు	పుంజ	పల్లెల మల్లమ్మ	కబ్బడి మంగమ్మ	గ్రావెల్ రోడ్డు	ఖాళీ స్తలం	తాటాకు ఇల్లు, పెదురు మట్టి గోడలతో	నిమ్మ -1, జామ -1, అరటి -2
10	గ్రామ కంఠం	---	6-15	కబ్బడి సహదేవ్ తండ్రి భీముడు	పుంజ	దారి	పొడియం బుల్లెమ్మ	ఖాళీ స్తలం	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు తడికల గోడతో, సి సి ఫ్లోరింగ్	నిమ్మ -1, సీతాఫలం
11	గ్రామ కంఠం	---	6-12	పల్లెల మల్లమ్మ భర్త శిరమయ్య	పుంజ	దారి	కబ్బడి ఎర్రయ్య	గ్రావెల్ రోడ్డు	ఖాళీ స్తలం	తాటాకు ఇల్లు, పెదురు మట్టి గోడలతో	జీడి మామిడి -1, చింత -3
12	గ్రామ కంఠం	---	6-59	జి.పి.యస్.స్కూల్	పుంజ	ఖాళీ స్తలం	దారి	ఖాళీ స్తలం	ఫారెస్ట్ బిల్డింగ్	ఆర్ సి సి స్లాబ్, టాయిలెట్స్	---
13	గ్రామ కంఠం	---	6-14	వంజం రామయ్య తండ్రి ముక్కయ్య	పుంజ	వంజం కుమారి	కొవ్వాసి కన్నమ్మ	ఖాళీ స్తలం	ఖాళీ స్తలం	తాటాకు ఇల్లు, పెదురు మట్టి గోడలతో, వంట పాక, కోళ్ళ పాక, మేకల పాక	చింత -3, తాటి -6, అరటి -3
14	గ్రామ కంఠం	---	6-14	వంజం శ్రీను తండ్రి రామయ్య	పుంజ	కుంజ గాంగులు	ఖాళీ స్తలం	వంజం ముత్యాలు	కుంజ ముత్యాలు	తాటాకు ఇల్లు, పెదురు మట్టి గోడలతో	---
15	గ్రామ కంఠం	---	2-33	వంజం కుమారి G/o ముక్కయ్య	పుంజ	దారి (గ్రావెల్ రోడ్డు)	వంజం రామయ్య	ఖాళీ స్తలం	ఖాళీ స్తలం	తాటాకు ఇల్లు, పెదురు మట్టి గోడలతో	---
16	గ్రామ కంఠం	---	6-16	కనుముల రంగమ్మ భర్త రాజులు	పుంజ	కొవ్వాసి రంగమ్మ	ఖాళీ స్తలం	ఖాళీ స్తలం	ఖాళీ స్తలం	తాటాకు ఇల్లు, పెదురు మట్టి గోడలతో	తాటి -3, మల్బరి -1
17	గ్రామ కంఠం	---	8-55	మడకం లక్ష్మణ రావు తండ్రి కన్నయ్య	పుంజ	ఖాళీ స్తలం	పొడియం లక్ష్మణ్ రావు	దారి	ఖాళీ స్తలం	తాటాకు ఇల్లు, పెదురు మట్టి గోడలతో	---
18	గ్రామ కంఠం	---	6-13	పొడియం లక్ష్మయ్య తండ్రి పోచయ్య	పుంజ	మడకం లక్ష్మణ్ రావు	దారి	దారి	ఖాళీ స్తలం	ఐరెన్ షీట్ షెడ్, సిమెంట్ గోడలతో, సి సి ఫ్లోరింగ్, వంట పాక, మేకల పాక	జామ -1, సీతాఫలం -1, తాటి -5
19	గ్రామ కంఠం	---	6-65	గురుగుంట్ల చిన్నం రెడ్డి తండ్రి పండా రెడ్డి	పుంజ	ఫారెస్ట్	దారి	ఖాళీ స్తలం	ఫారెస్ట్	తాటాకుల ఇల్లు, వంటపాక, పందిరి	జామ - 4
20	గ్రామ కంఠం	---	9-63	గురుగుంట్ల బుల్లెమ్మ భర్త పండా రెడ్డి	పుంజ	దారి	ఫారెస్ట్	ఫారెస్ట్	ఫారెస్ట్	తాటాకుల ఇల్లు	----
21	గ్రామ కంఠం	---	9-57	మండ్రు రమేష్ తండ్రి చిన్నం రెడ్డి	పుంజ	ఫారెస్ట్	దారి	ఖాళీ స్తలం	ఖాళీ స్తలం	టైల్డ్ హౌస్, వంట పాక, కోళ్ళ పాక	జామ -1, మామిడి -3, నిమ్మ -1, అరటి -6, గోడేటి -1, తాటి -1, వేప చెట్టు -1, బొప్పాయి -1, కరివేపాకు -1
22	గ్రామ కంఠం	---	6-62	మండ్రు పండమ్మ భర్త కన్నం రెడ్డి	పుంజ	దారి	ఫారెస్ట్	ఫారెస్ట్	ఖాళీ స్తలం	పెంకుటిల్లు	చింత చెట్టు -2, జామ -2, సీతాఫలం -3, జీడి మామిడి -15, నిమ్మ -1, మామిడి -5
23	గ్రామ కంఠం	---	9-68	మండ్రు గంగి రెడ్డి తండ్రి రామిరెడ్డి	పుంజ	దారి	ఫారెస్ట్	ఖాళీ స్తలం	ఖాళీ స్తలం	తాటాకుల ఇల్లు, వంట పాక	జామ -1, బొప్పాయి -1, అరటి -2, నిమ్మ -1
24	గ్రామ కంఠం	---	1-35	పొడియం బుల్లెమ్మ భర్త పొదయ్య	పుంజ	దారి	మడివి మల్లమ్మ	కబ్బడి సహదేవ్	ఖాళీ స్తలం	తాటాకుల ఇల్లు, పెదురు మట్టి గోడలు	జామ -1, అరటి -5, సీతాఫలం -1

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎస్.సరళవందనం, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడం ఏమనగా,

దిగువ సంతకం చేసినవారు సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN : L65922DL2005PLC136029)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యురిటిస్ ఇంటెరెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం. **HHLVJW00336532**లో తేది **24.11.2021** నాటికి నోటీసులో పేర్కొన్న **రూ. 23,91,621.02/- (ఇరవై మూడు లక్షల తొంబై ఒక్క వేల ఆరు వందల ఇరవై ఒక్క రూపాయలు మరియు రెండు పైసలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **దూపకుంట్ల శ్రీనివాసరావు అలియాస్ డి శ్రీనివాసరావు యజమాని డి. ఎస్ మార్కెటింగ్ మరియు దూపకుంట్ల మోహన** లను కోరుతూ తేది **06.12.2021** నాడు డిమాండ్ నోటీసు జారీచేయడం జరిగింది.

ఋణం తీసుకున్నవారు మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13 (4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేది **17.11.2023** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసినవారు దిగువ ఆస్తిని **ప్రతీకాత్మక స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్నవారికి మరియు సాధారణ ప్రజానికానికి నోటీసు జారీ చేస్తున్నారు.

ప్రత్యేకించి ఋణం తీసుకున్నవారికి మరియు సాధారణ ప్రజానికానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేది **24.11.2021** నాటికి **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి రూ. 23,91,621.02/- (ఇరవై మూడు లక్షల తొంబై ఒక్క వేల ఆరు వందల ఇరవై ఒక్క రూపాయలు మరియు రెండు పైసలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టిపెట్టవలసిందిగా రుణగ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

భవానీపురం, విజయవాడ- 520012, ఆంధ్రప్రదేశ్ లోని ఆర్.ఎస్. నం. 26/1బి, 26/2, ''ఎవిఎస్ఆర్ స్కై కోర్టు''లో సకల సదుపాయాలు మరియు అందులో అన్ని అనుభవించే హక్కులు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ.అడుగుల కారు పార్కింగ్‌తో సహా 21.87 చదరపు గజాల అవిభాజక భూమి వాటాతో 1027 చ.అడుగుల (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలుపుకుని) విస్తీర్ణం గల మొదటి అంతస్తులోని 111వ నంబరు నార్త్ ఫేసింగ్ ఫ్లాట్.

దీనికి హద్దులు ఇలా ఉన్నాయి:

ఉత్తరం : కారిడార్ — తూర్పు : ఓపెన్ టు స్కై
దక్షిణం : ఓపెన్ టు స్కై — పశ్చిమం : ఓపెన్ టు స్కై

తేది : 17.11.2023 — అధికృత అధికారి
స్థలం : విజయవాడ — ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL — రక్షించడం పెట్టుబడి పెట్టడం ఫైనాన్సింగ్ సలహా ఇవ్వడం

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: ఇండియన్ రాయన్ కాంపౌండ్, వేరవల్, గుజరాత్-362266.
బ్రాంచి ఆఫీసు: 39-10-10, 1వ అంతస్తు, దత్తాసాయి వేమూరి టవర్స్, ఎం.జి.రోడ్, లబ్బిపేట్, విజయవాడ-520010.

అనుబంధం-4
స్వాధీనతా ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1))

ఏదైతే, క్రింది సంతకందారు **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 25.04.2022** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, **రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ తాకట్టుదారులు శ్రీమతి విశ్వనాధుని అనుషా, శ్రీ రాఘవేంద్ర వి, శ్రీ సత్యనారాయణ విశ్వనాధుని, మారుతి సాయి ఎంటర్‌ప్రైజెస్ మరియు మెసర్స్ శ్రీ దుర్గ ఎంటర్‌ప్రైజెస్** అనువారిని డిమాండ్ నోటీసు తేది నుండి చెల్లింపు/ రియలైజేషన్ తేదీ వరకు తదుపరి వడ్డీ& ఇతర చార్జీలుతోపాటు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా, నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **21.04.2023** నాటికి గల **రూ.1,15,56,849.15 పై. (రూపాయలు ఒక కోటి పదిహేను లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది మరియు పదిహేను పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసుతో బట్వాడాలో వివాదాలు కలిగి మరియు తదపరి వడ్డీ& ఇతర చార్జీలతోపాటు నోటీసులోని పూర్తి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫల చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **20 నవంబర్, 2023న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకొన్నారు.**

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, డిమాండ్ నోటీసు తేది నుండి చెల్లింపు/ రియలైజేషన్ తేదీ వరకు తదుపరి వడ్డీ& ఇతర చార్జీలతోపాటు **రూ.1,15,56,849.15 పై. (రూపాయలు ఒక కోటి పదిహేను లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది మరియు పదిహేను పైసలు మాత్రమే)**లను చెల్లించుటకులోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)పై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ

Vacant site of in an area of 950 Sq.yds or 794.35 Sq.mtrs near D No. 4-9 on Southern side out of 2650 Sq.yds on Northern side out of Ac. 1.40 Cents in middle out of Ac. 8.70 Cents in full covered by R.S No. 200 situated at Yanamadurru, within Yanamadurru Gram Panchayat, Bhimavaram Mandal, within SRO Bhimavaram, West Godavari District and bounded by:
East : 30 Feet wide joint passage. **South :** Site of R Nathaniyel Raju in this number.
West : Site of Bogireddy Rama Rao. **North :** Site of Seshayya in this number.

SCHEDULE "C"
Property belonging to 2nd Defendant Sri. Boina Venu Gopal Balaji under Document No. 3802/2009 registered at Office of District Registrar, Bhimavaram:
Vacant site of in an area of 1025 Sq.yds or 857 Sq.mtrs near D No. 4-9 on Southern side out of 2976 Sq.yds on Northern side out of Ac. 1.40 Cents in middle out of Ac. 8.70 Cents in full covered by R.S No. 200 situated at Yanamadurru, within Yanamadurru Gram Panchayat, Bhimavaram Mandal, within SRO Bhimavaram, West Godavari Dstriict and bounded by:
East : 30 Feet wide joint passage. **South** :Site of B Seshayya in this number.
West : Site of Bogireddy Rama Rao. **North** : Site of R N Raju in this number.

SCHEDULE "D"
Property belonging to 3rd Defendant Sri. Boddu Seshaiah under Document No. 3803/2009 registered at Office of District Registrar, Bhimavaram:
Vacant site of in an area of 1150 Sq.yds or 961.58 Sq.mtrs near D.No. 4-9 on Southern side out of 3800 Sq.yds on Northern side out of Ac. 1.40 Cents in middle out of Ac. 8.70 Cents in full covered by R.S No. 200 situated at Yanamadurru, within Yanamadurru Gram Panchayat, Bhimavaram Mandal, within SRO Bhimavaram, West Godavari Dstriict and bounded by:
East : 30 Feet wide joint passage. **South :** Site of A Kanaka Raju in this number. **West :** Site of Bogireddy Rama Rao. **North :**Site of Boina Venu Gopal Balaji in this number.

SCHEDULE "E"
Property belonging to 4th Defendant Sri. Musuku Krishna under Document No. 5514/2008 registered at Office of District Registrar, Machilipatnam.
Vacant site of in an area of 950 Sq.yds or 836 Sq.mtrs near D No. 1/148-1 covered by S No. 124/1 situated at Pothepalli Village, within Pothepalli Gram Panchayat, Machilipatnam Mandal, within SRO of Machilipatnam, Krishna District and bounded by:
East : 15 Feet wide road. **South :** Site of Bethina Srinivasa Rao.
West : Site of Seelan Alokaas. **North :**Road.

SCHEDULE "F"
Property belonging to 5th Defendant Sri. Nadakuduru Ravi Kiran under Document No. 4285/2010 registered at SRO Gunupudi.
Vacant site of in an area of 1258.4 Sq.yds or 1052.22 Sq.mtrs or Ac. 0.26 Cents on Western side out of Ac. 2.00 Cents out of Ac. 4.00 cents on Northern side out of Ac. 2.00 cents out of Ac. 4.00 cents on northern side out of Ac. 6.00 cents on Sothern side out of Ac. 23.15 cents in full
Covered by S No 697, situated at Gunupudi, Bhimavaram Town, within the limits of Bhimavaram Municipality, with in SRO Gunupudi, West Godavari District and bounded by;
East : Land of M Prabhakar **South** Land of Mindi Appa Rao,
West : Road outskirts of Bhimavaram. **North** 30 Ft wide Road.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day **30th October 2023)**

(AVASARALA ANIL)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER-II DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam- 530020

FORM – 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)

NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

R.P. No.892 of 2019 in OA No.433 of 2016
IDBI Bank, Danavaipeta Branch, Rajahmundry, East Godavari District
Versus
Sri Bontu Srinivasa Rao & Others
To
(CD 1) Sri Bontu Srinivasa Rao, S/o Ramachandra Rao, D.No. 4-103, Padamatapalem, Pedalanka, I.Polavaram Mandalam, Krishna District
(CD 2) Smt Goluguri Lakshmi Parvathi, W/o Goluguri Venkata Reddy, HIG 103, APHB Colony, Ward No. 17, Bhimavaram, West Godavari District
(CD 3) Smt Karri Parvatamma, W/o Venkata Reddy (Died)
(CD 4) Smt Satti Venkata Lakshmi, W/o Subbi Reddy, D.No. 1-88, Block No.1, Penumantra Village & Mandalam, West Godavari District
(CD 5) Sri Goluguri Sri Rama Reddy, S/o Satyanarayana Reddy, 26-8-28/S1, Shiridi Sai Apartments, Balusumudi, Bhimavaram, West Godavari District
(CD 6) Sri Goluguri Venkata Reddy, S/o Satyanarayana Reddy, HIG 103, APHB Colony, Ward No. 17, Bhimavaram, West Godavari District
(CD 7) Sri Goluguri Rama Krishna Reddy, S/o Satyanarayana Reddy, S1, Shiridi Sai Apartments, Bhimavaram, West Godavari District
(CD 8) Smt Kovvuri Anasuya, W/o Butchireddy, D.No.3-116, Chinakutlapudi Road, Mulalanka, Kalidindi Mandal, Krishna District
(CD 9) Sri Kovvuri Adireddy, S/o Utchireddy, Beside Main Road, Subbarayudu Temple, Neethipudi, Narasapur Mandal, West Godavari District

Whereas in execution of Recovery Certificate dated **15.03.2021 in O.A.No.433/2016** for **Rs.1,72,49,128/-** with future interest **@ 12.25% p.a.** compounded with yearly rests from **22.04.2016** till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties. You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that 30-11-2023 has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SCHEDULE
SPECIFICATION OF PROPERTIES OF IMMOVABLE PROPERTY MORTGAGED BY THE DEFENDANTS 2&4 IN FAVOUR OF APPLICANT BANK UNDER A REGD. DOCUMENT OF EQITABLE MORTGAGE UNDER Doc.No:3175/2010 on 02.09.2010 AS COMMON SECURITY

Schedule A: Immovable Property of 2nd Defendant Smt. Goluguri Lakshmi Parvathi Properties situated at Yeletipadu Gram Panchayat, Iragavaram Mandalam, West Godavari District, within the SRO of Penugonda.
Item No.1: As per Registered Sale Deed No. 2252/2002, dated 16.09.2002 Vacant land in an extent of Ac.0.64 cents or 0.259 Hectors of land in full in RS No. 6/2 within the following boundaries
East : Full **West:** Full **South:** Full **North:** Full
Item No.2: As per Registered Sale Deed No. 2994/2000, dated 13.12.2000 Vacant land in an extent of Ac. 0.50 cents or 0.202 Hectors of land on western side out of Ac. 2.56 cents in fill in R.S.No. 3/13, within the following boundaries:
East : Land of Velagala Venkata Reddi **West :**Land of Sati Rama Krishna Reddi **South:** Land of Velagala Rama Reddi **North:** Land of Satti Venkata Reddi
Item No.3: As per Registered Sale Deed No. 767/2001, dated 31.03.2001 Vacant land in an extent of Ac.1.12 cents of land comprising of Ac.0.10 cents in full in R.S.No. 6/3; Ac. 0.10 cents in Full in R.S.No. 6/4; Ac.0.18 cents on northern side out of Ac.0.20 cents in full in R.S.No. 6/5; Ac. 0.631/2 cents on northern side out of Ac. 0.69 cents in Full in R.S.No. 6/8 and Ac. 0.101/2 cents out of Ac. 0.13 cents out of Ac. 0.34 cents in Full in R.S.No. 6/7.
1. Ac. 0.10 cents in full in R.S.No. 6/3; (Since extent is full no boundaries given)
2. Ac. 0.10 cents in Full in R.S.No. 6/4; (Since extent is full no boundaries given)
3. Ac. 0.18 cents on northern side out of Ac. 0.20 cents in full in R.S.No. 6/5, (Since extent is full no boundaries given)
4. Ac. 0.63% cents on northern side out of Ac. 0.69 cents In Full in R.S.No. 6/8 (Since extent is full no boundaries given)
5. Ac. 0.101/2 cents out of Ac. 0.13 cents out of Ac. 0.34 cents in Full in R.S.No. 6/7 within the following boundaries.
East : Item No.4 above in RS No. 6/8 **West:** Land No. 3 above land in RS No. 6/5 **South:** Land in RS No. 07, **North :** Land of Proposed mortgagor.
Item No.4: As per Registered Sale Deed No. 768/2001, dated 31.03.2001. Vacant land in an extent of an extent of Ac. 3.18 cents of land comprising of Ac. 0.11 cents out of Ac. 0.52 cents in Full in R.S.No. 5/2; Ac. 0.30 cents in Full in R.S.No. 5/3, Ac. 1.30 cents out of Ac. 1.40 cents in Full in R.S.No. 6/1, Ac. 1.26 cents in Full in RS No. 6/6 and Ac. 0.21 cents out of Ac. 0.34 cents in Full in RS No. 6/7,
(1) Ac. 0.11 cents out of Ac. 0.52 cents in full in RS No. 5/2 within the following boundaries.
East : Land of Velagala Venkata Reddi. **South** Land of proposed mortgagor. **West** Land in RS No. 5/3 (Item No. (2) Below **North** Land of Kovvuri Chandra Reddi
(2) Ac. 0.30 cents in full in RS No. 5/3 (Since extent is full no boundaries given).
(3) Ac. 1.30 cents out of Ac. 1.40 cents in full in RS No. 6/1 (Since extent is full no boundaries given).
(4) Ac. 1.26 cents in full in RS No. 6/6 (Since extent is full no boundaries given).
(5) Ac. 0.21 cents out of Ac. 0.34 cents in Full in RS No. 6/7 within the following boundaries.
East : Land of proposed mortgagor **West :**Land of proposed mortgagor **South** Land of proposed mortgagor **North** Item No. (4) land in RS No. 6/6
Schedule B: Immovable Property of 3rd Defendant Smt. Karri Parvathamma Registered Sale deed bearing Doc. No. 1867/2006.
Vacant land in an extent of Ac. 0.10 cents or 0.041 hectors of land comprising of Ac. 0.084 cents on Southern side out of Ac. 1.40 cents in full in RS No. 6/1 and Ac. 0.01% cents on southern side out of Ac. 0.10 cents in full in RS No. 6/4 constituted in a single istem situated at Yeletipadu, within Yeletipadu Gram Panchayat, Iragavaram Mandalam, West Godavari District, within SRO of Penugonda, within the following boundaries
East : Land of Satti Venkata Lakshmi **West:** Land of Velagala Raghunadha Reddi **North** Land of vendors **South** Road
:**Schedule C:** Immovable Property of 4th Defendant Smt. Satti Venkata Lakshmi Registered Sale deed bearing Doc. No. 1866/2006
Vacant land in an extent of Ac. 0.10 cents or 0.041 hectors of land comprising of Ac. 0.02 cents on Southern side out of Ac. 0.20 cents in full in RS No. 6/5; and Ac. 0.021/2 cents on southern side out of Ac. 0.34 cents in full in RS No. 6/7 and Ac. 0.051/2 cents on southern side out of Ac. 0.69 cents in full in 6/8 constituted in a single item situated at Yeletipadu within Yeletipadu Gram Panchayat, Iragavaram Mandalam, West Godavari District, within SRO of Penugonda, within the following boundaries.
East : Canal Bund **North** Land of vendors **West :**Land of Karri Parvatamma **South :** Road
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the **21st september, 2023)**

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

భద్రలో బల్వాన్ పునియాకు విశేష ఆదరణ

రైతుల మద్దతుతో గెలుపు ఖాయం : సిపిఎం అభ్యర్థి బల్వాన్ పునియా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజస్థాన్‌లో పండగ రోజున బయటకు వెళ్లి 'రామ్ రామ్' అంటూ మిఠాయిలు పంచుకుంటూ ప్రేమను పంచుకోవడం ఆనవాయితీ. హర్యానాకు ఆనుకుని ఉన్న హనుమాన్‌గఢ్ జిల్లాలోని భద్ర అనే చిన్న పట్టణంలో సిపిఎం అని రాసి ఎర్రటి శాలువాలు మెడలో ధరించిన ఒక సమూహం రద్దీగా ఉండే వీధుల్లో కదులుతుంది. భద్ర సిపిఎం అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే బల్వాన్ పునియా వారి ముందు చేతులు జోడించారు. దీపావళి తరువాత అభ్యర్థి ఓటర్లను స్వయంగా కలుసుకుని 'రామ్ రామ్' అంటూ ప్రేమను పంచుకున్నారు.

బల్వాన్ పునియాకు తోడుగా ఉన్న కార్యకర్తలలో గులాబ్ ఖాన్ ఒకరు. ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నారు. భద్ర సీటును పునియా నిలబెట్టుకుంటారనడంలో సందేహం లేదని గులాబ్ ఖాన్ అన్నారు. ఎమ్మెల్యే ఐదేళ్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే ఆత్మస్థైర్యానికి పునాది. పునియా, ఆయన బృందం వీధుల గుండా వెళ్లడాన్ని చూసిన కొంతమంది ప్రజలు గులాబ్ ఖాన్ అభిప్రాయాన్ని ధ్రువీకరించారు. బిజెపి, సిపిఎం మధ్యే ప్రధాన పోటీ అని అందరూ ఏకగ్రీవంగా చెప్పారు. కాంగ్రెస్‌కు చెందిన అజీత్ బనివాల్‌కు ప్రాధాన్యం లేదని అన్నారు.

బిజెపికి చెందిన సంజీవ్ బనివాల్ భద్ర నుంచి రెండుసార్లు ప్రాతినిధ్యం వహించారు. 1998లో కాంగ్రెస్ టికెట్‌పై గెలిచారు. 2013లో బిజెపి అభ్యర్థిగా గెలుపొందారు. సంజీవ్ తండ్రి, తాత వివిధ పార్టీల నుండి భద్రకు ప్రాతినిధ్యం వహించారు.

బల్వాన్ పునియా ఎస్ఎఫ్ఐ నేతగా పనిచేశారు. హనుమాన్‌గఢ్ నుండి లోక్‌సభకు సిపిఎం తరపున ప్రాతినిధ్యం వహించిన రైతు నాయకుడు షోపత్ సింగ్ పునియా రాజకీయ గురువు. భద్రలో అనేక రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించారు. 2006లో రైతుల ఆందోళనలో పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. అప్పుడు ఆరు నెలల జైలుశిక్ష అనుభవించారు. అదే ఏడాది భద్ర జిల్లా పరిషత్ నుంచి సిపిఎం టికెట్‌పై గెలుపొందారు. ఇదే భద్రలో సిపిఎం తొలి విజయం. 2008లో శాసనసభకు జరిగిన తొలి పోటీలో 14,000 ఓట్లకు పైగా గెలుపొందారు. 2013లో 38,000 ఓట్లు పెరిగి రెండో స్థానంలో నిలిచారు. 2018లో 82,000 ఓట్లకు పైగా గెలుపొందారు. బిజెపి అభ్యర్థి సంజీవ్‌పై 22,500 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాంగ్రెస్ మూడో స్థానంలో నిలిచింది. సిపిఎం జిల్లా కార్యదర్శి జెపి దత్త మాట్లాడుతూ.. ఈసారి లక్షకు పైగా ఓట్లను సాధించి, భారీ మెజారిటీతో విజయం అందుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

సిపిఎం జిల్లా కమిటీ కార్యాలయం (కిసాన్ భవన్)లో ప్రచార హడావుడి ఉన్నప్పటికీ బల్వాన్ పునియా ప్రశాంతంగా ప్రతినిధికి ఫోన్‌లో అందుబాటులోకి వచ్చారు. 'బిజెపి, కాంగ్రెస్ భారీ ధన ప్రవాహంతో ప్రచారం చేస్తున్నాయి. కిందిస్థాయి



కార్యకర్తలే సిపిఎంకు బలం. ఎప్పుడూ రైతులకు అండగా నిలిచారు. రైతులకు నీరు, కరెంటు, పంటల బీమా కల్పించాలంటూ అనేక ఆందోళనలు జరిగాయి. వ్యవసాయ బిల్లులకు వ్యతిరేకంగా భద్ర రైతులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. అసెంబ్లీలో వారి హక్కుల కోసం మాట్లాడారు. భద్రలో 80 శాతం మంది రైతులే. దానికి సామాన్య కార్మికులు మద్దతు ఇస్తారని నేను నమ్ముతున్నాను' అని పేర్కొన్నారు.

విద్య, వైద్యానికి ప్రాధాన్యత

'ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో నాలుగు కొత్త కళాశాలలు, అనేక పాఠశాలలు ప్రారంభమయ్యాయి. 30 పడకలు మాత్రమే ఉన్న ఉప జిల్లా ఆస్పత్రిని వంద పడకల పెద్ద ఆస్పత్రిగా విస్తరించాం. గ్రామాల్లో మరిన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించాం. 330 కిలోమీటర్ల మేర కొత్త రహదారులను అభివృద్ధి చేశాం. రైతులకు అందించే పంటల బీమాను నాలుగు రెట్లు పైగా పెంచగలిగాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందేలా చూశాం. భద్ర ప్రజలు నన్ను వదులుకోరన్న నమ్మకంతో ఉన్నా' అని పునియా అన్నారు. 'భద్రలో 2.74 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో సంస్థాగత ఎన్నికలు జరిగిన ఎనిమిది కళాశాలల్లోనూ ఎస్ఎఫ్ఐ సంపూర్ణంగా గెలిచింది. మొత్తం 27 పంచాయతీ సమితులలో 17 స్థానాలు సిపిఎం ఆధీనంలో ఉన్నాయి. ఐదు జిల్లా పరిషత్ స్థానాలకు గానూ సిపిఎం రెండు స్థానాలను గెలుచుకుంది. భద్ర మున్సిపల్ అసెంబ్లీలో బిజెపిని ఓడించేందుకు సిపిఎం, కాంగ్రెస్ అంగీకారం తెలిపాయి. బిజెపి గెలవలేకపోయింది' అని అన్నారు.

5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు 2023

ఐదు రాష్ట్రాల్లో రూ.1,760 కోట్ల డ్రగ్స్, నగదు, మద్యం స్వాధీనం

- గత ఎన్నికల కంటే ఏడు రెట్లు పెరుగుదల
- కేంద్ర ఎన్నికల సంఘం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఐదు రాష్ట్రాల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉద్దేశించిన రూ.1,760 కోట్ల విలువైన డ్రగ్స్, నగదు, మద్యం, విలువైన ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) వెల్లడించింది. అక్టోబరు 9న ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి స్వాధీనం చేసుకున్న వాటి వివరాలను సిఇసి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేసింది. 2018లో ఈ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో సీజ్ చేసిన దానికంటే ఏడు రెట్లు అధికంగా రూ.239.15 కోట్లు జప్తు చేసినట్లు తెలిపింది. ఇప్పటికే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగ్గా, రాజస్థాన్‌లో ఈ నెల 25న, తెలంగాణలో 30న పోలింగ్ జరగనుంది. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో రూ.1,400 కోట్ల విలువైనవి సీజ్ చేశామని, ఇది ఆ రాష్ట్రాలలో గత అసెంబ్లీ ఎన్నికలలో సీజ్ చేసిన దానికంటే 11 రెట్లు ఎక్కువని ఇసి పేర్కొంది. ఈసారి ఎన్నికల వ్యయ పర్యవేక్షణ వ్యవస్థ (ఇఎస్ఎంఎస్) ద్వారా పర్యవేక్షణ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ సాంకేతికతను కూడా ఉపయోగించిందని, ఇది మెరుగైన సమన్వయం, గూఢచార – భాగస్వామ్యానికి కేంద్ర, రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను తీసుకొచ్చిందని ప్రకటనలో పేర్కొంది.

తెలంగాణలో అత్యధికంగా రూ.659.2 కోట్ల విలువైనవి, రాజస్థాన్‌లో రూ.650.7 కోట్లు విలువైనవి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. మధ్యప్రదేశ్‌లో రూ.323.7 కోట్లు, ఛత్తీస్‌గఢ్‌లో రూ.76.9 కోట్లు, మిజోరంలో రూ.49.6 కోట్లు విలువైనవి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. మిజోరాంలో డ్రగ్స్ మాత్రమే అధికారులు సోదాల్లో దొరికాయి.

పోల్ ప్యానెల్ వివిధ సేవలకు చెందిన 228 మంది అధికారులను వ్యయ పరిశీలకులుగా నియమించింది. మరింత నిశితంగా పర్యవేక్షించాల్సినవి 194 అసెంబ్లీ నియోజకవర్గాలు "వ్యయానికి సంబంధించిన" స్థానాలుగా గుర్తించింది.

రాజస్థాన్‌లో సిపిఎం అభ్యర్థులకు పెరుగుతున్న మద్దతు



రాజస్థాన్‌లో నిర్వహించిన సిపిఎం బహిరంగ సభలకు హాజరైన భారీ జనం

జైపూర్ : రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థులకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. అభ్యర్థులకు మద్దతు, ప్రచారంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో బహిరంగ సభలు, ప్రదర్శనలు జరిగాయి. ధోడ్‌లో జరిగిన భారీ 'విజయ ప్రతిజ్ఞ' బహిరంగ సభలో పార్టీ అభ్యర్థి పేమా రామ్‌కు మద్దతుగా వేలాది మంది తరలివచ్చిన ప్రజలు "విజయం మనదే" అని ప్రతిజ్ఞ పూనారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి అమ్రా రామ్, నాయకుడు కిషన్ పరీక్ ప్రసంగించారు. బికనీర్ జిల్లా దుంగర్గర్ లో జన ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. దుంగర్గర్ ప్రస్తుత ఎమ్మెల్యే, పార్టీ అభ్యర్థి గిరిధరి విజయాన్ని ఆకాంక్షిస్తూ చేపట్టిన ర్యాలీలో భారీస్థాయిలో రైతులు పాల్గొన్నారు. ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు.

సదుల్పూర్ అభ్యర్థి సునీల్ పునియాకి మద్దతుగా భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, కేంద్ర కమిటీ సభ్యుడు విక్రమ్ సింగ్ పాల్గొన్నారు. రాజ్‌గఢ్ జిల్లాలోని చురు పట్టణంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో బృందాకరత్ ప్రసంగించారు.

సిపిఎం అభ్యర్థి సునీల్ పునియాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి సిపిఎం నాయకులు మైచంద్ బాగోరా అధ్యక్షత వహించారు. ఈ సభలో కేంద్ర కమిటీ సభ్యులు విక్రమ్ సింగ్, రాజ్‌గఢ్ జిల్లా సిపిఎం కార్యదర్శి నిరుపమ్ కుమార్, సునీల్ పునియా ప్రసంగించారు. ఈ సభకు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఫార్మా కాలుష్యంతో ప్రమాదం

- బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మొద్దు
- సిపిఎం మాజీ ఎంపి పి మధు



ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

ఫార్మా కంపెనీతో ఈ ప్రాంతంలో గ్రామాలు కనుమరుగయ్యే ప్రమాదముందని సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంపి పి మధు అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి పగడాల యాదయ్య సోమవారం యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నంలో ప్రచారం నిర్వహించారు. యాచారం, మంచాల మండలాల్లో బైక్ ర్యాలీ తీశారు. యాచారం మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించిన సభల్లో పి మధు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని విమర్శించారు. పదేళ్లలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెంచి పేదల నడ్డి విరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి బిజెపి అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఫార్మా పేరుతో రైతుల భూములను గుంజుకున్నారన్నారు. బిఆర్ఎస్ నాయకులు కోట్ల రూపాయలు దండుకున్నారని, ఆ డబ్బుతోనే ప్రజల ఓట్లను కొనాలని చూస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కమ్యూనిస్టుల ఓట్లతో గెలిచి రియల్ ఎస్టేట్ పేరుతో కోట్ల రూపాయలు కూడబెట్టుకున్నారని దుయ్యబట్టారు. ఫార్మా కంపెనీతో ఈ ప్రాంత గ్రామాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫార్మా బాధిత రైతులంతా ఎర్రజెండాకు ఓట్లేసి అండగా నిలబడాలని కోరారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మొద్దన్నారు. ఈ ప్రాంతంలో భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా పోరాడి ఎంతోమంది పేద ప్రజలకు భూములను ఎర్రజెండా పంచిపెట్టిందని గుర్తు చేశారు. ప్రజలంతా ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడే ఎర్రజెండా అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు బి భూపాల్, స్కైలాబ్, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పది రోజులుగా సొరంగంలోనే....

- కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్
- సిఎంతో మాట్లాడిన ప్రధాని మోడీ
- చిక్కుకున్న కార్మికులకు పైప్ ద్వారా ప్రత్యేక ఆహారం

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో కూలిన టన్నెల్‌లో చిక్కుకున్న 41 మంది కార్మికులు పది రోజులుగా (మంగళవారం నాటికి) మృత్యువుతో పోరాడుతూనే ఉన్నారు. వారిని కాపాడేందుకు మరో నాలుగైదు రోజులు పట్టవచ్చని అధికారులు తెలిపారు. తమ వారు సురక్షితంగా వస్తారో, రారోనన్న ఆందోళనతో వారి కుటుంబ సభ్యులు తల్లడిల్లుతున్నారు. కార్మికులు ఉన్న చోటకు ఆరు అంగుళాల వెడల్పు ఉన్న ప్రత్యామ్నాయ పైపు చేరుకున్నట్లు ఎన్‌హెచ్ఐడిసిఎల్ డైరెక్టర్ అన్షు మానిష్ తెలిపారు. లోపల ఉన్న కార్మికుల ఆహార అవసరాలు తీర్చడానికి ప్రత్యేక ఆహారం కోసం వైద్య నిపుణులను సంప్రదించినట్లు చెప్పారు. సోమవారం మూంగ్ కిచిడీని ఈ పైప్ ద్వారా పంపామని చెప్పారు. తొలుత మూత ఉన్న సీసాల్లో పండ్లతో పాటు తేలికపాటి భోజనాన్ని సొరంగంలో చిక్కుకున్న కార్మికులను అందిస్తామని తెలిపారు. కార్మికులతో సంభాషించేందుకు చార్జర్‌తో కూడిన ఫోన్ కూడా పంపనున్నట్లు వివరించారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ) కూడా రెస్క్యూ



ఆపరేషన్‌లో భాగమైంది. 20, 50 కిలోల బరువున్న రెండు రోబోలను కూలిన సొరంగంలోకి పంపింది. లోపల చిక్కుకున్న కార్మికుల పరిస్థితిని ఈ రోబోలు అంచనా వేసి, రెస్క్యూ ఆపరేషన్‌కు సహకరిస్తాయి. అంతర్జాతీయ టన్నెలింగ్ నిపుణుల బృందం సోమవారం సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించింది. ఇంటర్నేషనల్ టన్నెలింగ్, అండర్‌గ్రౌండ్ స్పేస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్నాల్డ్ డిక్స్ ఆధ్వర్యంలో ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది.

ఉత్తర కాశీలో సహాయక చర్యలు ముమ్మరం చేయండి

సిపిఎం పొలిట్‌బ్యూరో విజ్ఞప్తి

న్యూఢిల్లీ : ఉత్తరకాశీలో నిర్మాణంలో వున్న సొరంగం కుప్పకూలి చిక్కుకుపోయిన 41మంది కార్మికుల దుస్థితి పట్ల సిపిఎం పొలిట్‌బ్యూరో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సంఘటన జరిగి వారం రోజులు గడిచిపోయిందని, ఇప్పటివరకు వారిని కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం కాలేదని పేర్కొంది. కార్మికులను కాపాడేందుకు చేపట్టే సహాయక చర్యల కోసం అంతర్జాతీయ నిపుణులు, సంస్థల సాయం కేంద్ర ప్రభుత్వం ఎందుకు కోరడం లేదో అర్థం కావడం లేదని పొలిట్‌బ్యూరో పేర్కొంది. చిక్కుకుపోయిన కార్మికులను వెలికితీసేందుకు తాజా సాంకేతికతలను, నైపుణ్యాలను ఉపయోగించడానికి గల అన్ని ప్రయత్నాలు చేయాలని, వేటినీ మినహాయించరాదని పేర్కొంది.

సహాయక చర్యలపై ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ దామితో మాట్లాడారు. కేంద్రం నుండి అవసరమైన సాయం అందుతుందని హామీ ఇచ్చారు

అర్జెంటీనా అధ్యక్షుడిగా మిల్లే

బ్యూనస్ ఎయిర్స్ : అర్జెంటీనా నూతన అధ్యక్షుడిగా సీనియర్ ఆర్థిక వేత్త జేవియర్ మిల్లే ఎన్నికయ్యారు. ఆదివారం అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో మిల్లే 55.8శాతం ఓట్లు పోలైనట్లు ప్రభుత్వ వెబ్‌సైట్ పేర్కొంది. ఈ ఎన్నికల్లో సెర్గియో మొసాకు 44.2శాతం ఓట్లు వచ్చినట్లు తెలిపింది.

ఫిషింగ్ హార్బర్‌లో భారీ అగ్నిప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తీరు వల్ల ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని మత్స్యకార మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో నష్టపరిహారం, రెండు నెలల పాటు ఉపాధి జీవనభృతి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రమాదంపై భిన్న కథనాలు

ఈ అగ్నిప్రమాదంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం రాత్రి కొంతమంది మత్స్యకార యువకులు హార్బర్‌లోని చేపల వేలం పాట వేసే ప్రదేశంలో పార్టీ చేసుకున్నారని, మద్యం మత్తులో బోట్లను తగుల బెట్టారని ప్రచారం జరుగుతోంది. వీరిలో యూట్యూబర్ నాని ఉన్నారని ప్రచారం జరగడంతో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని మరో వాదన వినిపిస్తోంది.



ధర్నా చేస్తున్న మత్స్యకారులు

పూర్తి స్థాయిలో నష్టపరిహారం ఇవ్వాలి : సిపిఎం

అగ్నిప్రమాదంలో నష్టపోయిన మత్స్యకారులను సిపిఎం, సిపిఐ, వైసిపి, టిడిపి, జనసేన పార్టీ, ఆప్ పార్టీల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ ప్రతి బోటుకూ నూరు శాతం నష్టపరిహారం చెల్లించాలని, ఈ బోట్లపై ఆధారపడిన కుటుంబాలతోపాటు దీని ఆధారంగా ఉపాధి పొందుతున్న సుమారు వెయ్యి కుటుంబాలకు ప్రభుత్వం కనీసం మూడు నెలల వరకు భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. బోటు ఖరీదే కాకుండా బోటులో ఉండే సరుకు, డీజిల్, ఇతర సామగ్రిని కూడా పరిగణలోకి తీసుకొని పూర్తి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ప్రమాదాల నివారణకు ఎటువంటి భద్రతా చర్యలు లేకపోవడం, సముద్రంలోని బోట్లను మంటల నుంచి రక్షించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. మెరైన్ పోలీస్ వ్యవస్థ లేకపోవడం, జెట్టీ విస్తరణ కాకపోవడంతో ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువుల సంఘటనా స్థలాన్ని పరిశీలించి బోట్లు నష్టపోయిన మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మునిగిన బోట్లను తొలగించాలి : ఎపి మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం

హుదూద్ తుపాన్ సమయంలో మునిగిపోయిన బోట్లను ఇంతవరకు తొలగించ లేదని, వాటిని తొలగించి ఉంటే ప్రమాద తీవ్రత ఈ స్థాయిలో ఉండేది కాదని ఎపి మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. వాటిని తొలగిస్తే జెట్టీల



ప్రమాద స్థలాన్ని పరిశీలించి మత్స్యకారులతో మాట్లాడుతున్న సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు, సిపిఎం కార్పొరేటర్ గంగారావు

వద్ద ఖాళీ ఏర్పడి బోట్లను దూరదూరంగా పార్కింగ్ చేసుకునే అవకాశం ఉండేదని తెలిపారు.. సముద్రంలో మునిగి ఉన్న బోట్లను ఇప్పుడైనా తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

విచారణ చేపట్టాలి : పవన్ కల్యాణ్

ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రమాదంలో నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు తక్షణమే జీవన భృతి అందించాలని డిమాండ్ చేశారు.

బాబుకు భారీ ఊరట

(మొదటిపేజీ తరువాయి)

కరెన్సీ నోట్ల నెంబర్లు స్కిల్ కేసుకు సంబంధించనవి అని చెప్పేందుకు ఆధారాలు కూడా లేవు.' అని ధర్మాసనం తెలిపింది. అయినప్పటికీ ప్రధాన కేసును విజయవాడ ఎసిబి కోర్టు సిఐడి అభియోగాలపై విచారణ జరిపి తీర్పు చెప్పాల్సివుంది' అని హైకోర్టు పేర్కొంది. సీమెన్స్ కు నిధుల విడుదలపై ఆర్థిక శాఖ అభ్యంతరం చెప్పినప్పటికీ నాటి సీఎం ఆదేశాల మేరకు సీఎస్ నిధులు విడుదల చేసినట్లుగా సీఐడీ అభియోగం. అయితే ఈ తరహా అధికారం సీఎంకు లేదని సీఐడీ చెప్పడం లేదు.

నిధుల విడుదల చేసినంతమాత్రాన అవినీతి జరిగినట్లుగా భావించేందుకు వీల్లేదు. పిటిషనర్ పాత్ర ఉన్నట్లు కాదు. సబ్ కాంట్రాక్టర్ల ఎగవేతకు చంద్రబాబును బాధ్యుడిగా చేయడం సరికాదు. షౌజయత్ ఖాన్ అనే వ్యక్తి సీఐడీ ముందు ఇచ్చిన వాంగ్మూలం, సీమెన్స్ ఎండీ మాథ్యు థామస్ ఈడీ ముందు ఇచ్చిన వాంగ్మూలాల్లో ఎక్కడా కూడా నేరంలో పిటిషనర్ పాత్రకు ఆధారాలు చూపలేదు. ఈ దశలో పిటిషనర్‌కు పూర్తి స్థాయి బెయిల్ మంజూరు చేస్తున్నాం.' అని న్యాయమూర్తి పేర్కొన్నారు. 'అయితే, ప్రధాన కేసు జోలికి వెళ్లడం లేదు. మినీ ట్రయల్ నిర్వహించాల్సిన అవసరం లేదు. అంతిమంగా కింది కోర్టు నిర్ణయించాలి. ఇది పూర్తిగా కోర్టు విచక్షణపై ఆధారపడిన ఉత్తర్వులు. పిటిషనర్ మినహా మిగిలిన నిందితులందరికీ ఇప్పటికే బెయిల్/ముందస్తు బెయిల్ మంజూరు అయ్యింది. దీనిని కూడా దృష్టిలో పెట్టుకుని పిటిషనర్‌కు పూర్తి స్థాయి బెయిల్ మంజూరు చేస్తున్నాం. 'అని బెయిల్ ఉత్తర్వుల్లో న్యాయమూర్తి పేర్కొన్నారు.



మీ కోసం

నల్ల జీలకర్రను వస్త్రంలో చుట్టి నలుపుతూ వాసన చూస్తూ ఉంటే ముక్కు దిబ్బడ తగ్గుతుంది.

జీవన సౌరభం

అజ్ఞానాన్ని తెలుసుకోవడమే నిజమైన జ్ఞానం.

మంచి అలవాట్లు




వేకువ జామున నిద్ర లేస్తాం
పాఠాలన్నీ చదివేస్తాం
ముద్దుగా స్నానం చేసేస్తాం
ఉతికిన బట్టలు ధరిస్తాం

అమ్మ చెప్పింది వినేస్తాం
చకచక బడికి వెళ్లొస్తాం
గురువులు చెప్పింది పాటిస్తాం
మధ్యాహ్న భోజనం తినేస్తాం

బడిలో చెట్లను నాటేస్తాం
హాయిగా ఇంటికి పోయొస్తాం

ఆటలు ఎన్నో ఆడేస్తాం
పాటలు ఎన్నో పాడేస్తాం


- కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,
94415 61655.



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన చుక్కలను వరుసగా కలిపితే అందమైన బొమ్మ వస్తుంది. ట్రై చేయండి మరి!

నేను గీసిన బొమ్మ





సి.నరసింహ, 5వ తరగతి, దిగువ సాంబయ్య పాళెం, తొట్టంబేడు మండలం, తిరుపతి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

చదువు కోసం దాచిన డబ్బులతో...





ప్రస్తుతం సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్ ఎంతోమంది యువతకి ఉపాధిమార్గంగా ఉందనేది వాస్తవం. యూట్యూబ్ వీడియోస్, ఇన్‌స్టా రీల్స్, షార్ట్ ఫిలిమ్స్.. ఇలా ఒకటేమిటి నచ్చిన విభాగంలో విభిన్న పద్ధతుల్లో రాణిస్తున్నారు నేటి యువతీయువకులు. సోషల్‌మీడియా ద్వారా వచ్చే ఆదాయంతోనే తమ కుటుంబాలు గడుస్తున్నాయని కూడా చాలామంది బాహాటంగా చెబుతున్నారు. అలాంటివారిలో ఒకరే ఢిల్లీకి చెందిన నాన్సీ త్యాగీ.

21 ఏళ్ల నాన్సీ, అధునాతన డిజైనర్ దుస్తులు ధరించి తన ఇన్‌స్టాలో పోస్టు చేస్తుంది. ఇందులో ఉన్న ప్రత్యేకత ఏంటంటే ఆ దుస్తులను కుట్టుమిషన్‌పై ఆమే స్వయంగా కుడుతుంది. షాపు నుండి ముడిబట్ట కొనడం దగ్గర నుండి వాటిని అందమైన దుస్తులుగా తయారుచేసే వరకు మొత్తం వీడియోని పోస్టు చేస్తుంది. దీంట్లో ప్రత్యేకత ఏంటంటే నాన్సీకి కుట్లు, అల్లికలలో అసలు ప్రావీణ్యం లేదు. చిన్నతనంలో తనకెంతో ఇష్టమైన బార్బీ బొమ్మలకు వేసే అందమైన దుస్తులను తనే డిజైన్ చేసుకునేది. ఆ ఆసక్తే భవిష్యత్తులో తనకు ఉపాధిమార్గంగా మారుతుందని అసలు ఊహించని మలుపు ఆమె జీవితంలో జరిగింది.

ఉత్తరప్రదేశ్ బాగ్‌పట్ జిల్లా బరన్వా గ్రామానికి చెందిన నాన్సీ లాక్‌డౌన్‌కి ముందు 12వ తరగతి పూర్తిచేసి యుపిఎస్‌సికి శిక్షణ పొందేందుకు ఢిల్లీ నగరానికి చేరుకుంది. తనతోపాటే అమ్మ, తమ్ముడు వచ్చేశారు. ఉన్నత చదువులు కోరుకున్న కూతురుకు తండ్రి ఆటంకాలు సృష్టించాడు. పై చదువులకు అవసరమయ్యే డబ్బు సాయం చేయనన్నాడు. తండ్రి నుండి ఎదురైన నిరాదరణకు కూతురు కలత చెందకుండా ఆమె తల్లి తోడుగా నిలిచింది. కూతురు కోరికను ఎలాగైనా తీర్చాలని ఆమెను తీసుకుని ఢిల్లీ వచ్చేసింది.


కరోనా మార్చిన కల

నాన్సీ కల సాకారమవ్వాలని ఆ తల్లి భవన నిర్మాణ కార్మికురాలిగా పనిచేసింది. 'పొద్దున్నుండి పని చేసి ఇంటికి వచ్చేసరికి అమ్మ ముఖమంతా దుమ్ము, ధూళి ఉండేవి. చాలా శ్రమించేది. నా చదువు కోసం ఎంతో కష్టపడి రూ.2.5 లక్షలు కూడబెట్టింది. ఇక శిక్షణకు బయల్దేరే సమయం వచ్చేసరికి కరోనా వచ్చిపడింది. లాక్‌డౌన్‌లో అమ్మ పని పోయింది. నాన్న నుండి దూరంగా వచ్చేసిన మేం తిరిగి ఊరు వెళ్లే పరిస్థితి లేదు. ఉన్న డబ్బు తింటూ కూర్చొంటే ఎన్ని రోజులు వస్తుంది? పోనీ ఆ డబ్బును చదువు కోసం వినియోగించుకుంటే తిండి ఎలా తింటాం! ఈ గందరగోళ పరిస్థితుల్లో నా ముందు ఉన్న రెండు దారుల్లో నేను రెండో మార్గాన్ని ఉపయోగించుకున్నాను' అంటూ తన కథను చెబుతోంది నాన్సీ.

'అవుట్‌ఫిట్స్ ఫ్రమ్ స్క్రాట్చ్' పేరుతో నాన్సీ మొదలుపెట్టిన వీడియోస్ ద్వారా వచ్చే ఆదాయమే ఇప్పుడు ఆమె కుటుంబానికి ఆధారంగా ఉంది. ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు. 'చదువు కోసం 'దాచుకున్న డబ్బుతో ముడి సరుకు, కెమెరా, కావాల్సిన సామగ్రి కొనేసాను. ఇక నా చేతిలో చిల్లిగవ్వ లేదు. మొదట్లో నా వీడియోస్‌కి వ్యూస్ రాలేదు. అయినా నిరుత్సాహపడకుండా ప్రతిరోజూ పోస్టు చేస్తూనే ఉన్నాను.

యుపిఎస్‌సి పరీక్షలను ఎంత సీరియస్‌గా తీసుకుని చదవాలనుకున్నానో నా వీడియోస్‌ని కూడా అంతే శ్రద్ధగా తీయాలనుకున్నాను. ఇది నాకు చావో, బతుకో సమస్య లాంటిది. తమ్ముడి సాయంతో వీడియోస్ షూట్ చేసేదాన్ని. రకరకాల డిజైనర్ దుస్తులు ధరించి చేసిన వీడియోస్‌కి లైక్స్ కంటే ట్రోల్స్ ఎక్కువ వచ్చేవి. చాలా బాధపడేదాన్ని. ఆ క్షణంలో మా అమ్మ కష్టం గుర్తుకుతెచ్చుకునేదాన్ని. ఆమె నా రోల్ మోడల్. కష్టాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడింది. నాన్న వదిలేసినా, నన్ను, తమ్ముడిని పెంచుతోంది' అంటోన్న నాన్సీ సొంతంగా డిజైన్ చేసిన దుస్తులతో పాటు, హాలీవుడ్, బాలీవుడ్ నాయికామణులు ధరించే దుస్తులను కూడా అదే రీతిలో కుట్టి, ధరించిన వీడియోస్‌ను ప్రస్తుతం ఓ సిరీస్‌లా చేస్తోంది. 100 సిరీస్‌లను తీయాలని లక్ష్యం పెట్టుకుంది. ఈ సందర్భంగా తన కథను ఇన్‌స్టాలో షేర్ చేసింది. 'అవమానాలు, అవహేళనలు ఎన్ని ఎదురైనా ఎంచుకున్న రంగం నుండి దూరం కావద్దు. మీలో దాగున్న శక్తిసామర్థ్యాలను ముందు మీరు గుర్తించండి. ఆ తరువాత వాటంతట అవే వెలుగులోకి వస్తాయి' అని చెబుతోంది నాన్సీ.

చలికాలం జుట్టు మెరవాలంటే...



చలికాలంలో జుట్టుకు మరింత పోషణ అవసరం. పొడి వాతావరణం, కాలుష్యం కారణంగా ఈ సీజన్‌లో జుట్టు త్వరగా డల్‌గా మారుతుంది. తేమను కోల్పోతుంది. దీంతోపాటు చుండ్రు సమస్య వెంటాడుతుంది. ఇలాంటి స్థితిలో జుట్టు మృదువుగా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి.

- తల స్నానం చేసే ముందు తప్పనిసరిగా ఆయిల్ మసాజ్ లేదా షాంపూ-కండీషనర్ ఉపయోగించాలి. ఆ తర్వాత తలస్నానం చెయ్యాలి. ఇలా చేయడం వల్ల జుట్టు మృదుత్వం కోల్పోకుండా ఉంటుంది. కోల్పోయిన తేమను పునరుద్ధరిస్తుంది.
- చలికాలంలో జుట్టు ఊడడం లేదా చిట్లడం సమస్య ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్య రాకుండా ఉండాలంటే సహజసిద్ధంగా తయారుచేసిన హెయిర్ జెల్ ఉపయోగించాలి.
- షాంపూ చేసిన తర్వాత తడి జుట్టు మీద ఈ హెయిర్ జెల్ రాసుకోవాలి. ఈ జెల్‌ని జుట్టు మూలాలకు అంటే తలకు పట్టించకూడదు. జుట్టుకు మాత్రమే అప్లై చేయాలి. ఇది జుట్టుకు సహజమైన మెరుపును అందిస్తుంది.
- ఇంట్లో తయారుచేసిన హెయిర్ జెల్‌ను 10-15 రోజుల వరకు నిల్వ చేయవచ్చు. కండీషనర్ ఉపయోగించిన తర్వాత షాంపూ చేసినప్పుడల్లా ఈ హెయిర్ జెల్‌ని ఉపయోగించవచ్చు.

హెయిర్ జెల్ ఎలా తయారుచేసుకోవాలంటే..

ఒక స్ప్రే బాటిల్‌లో 4-5 టీస్పూన్ల రోజ్ వాటర్, 1 టీస్పూన్ తాజా అలోవెరా జెల్ కలుపుకోవాలి. ఆ తరువాత దీనికి 1 స్పూన్ విటమిన్ ఇ నూనె లేదా బాదం నూనెను కూడా కలుపుకోవాలి. ఇప్పుడు దీనికి 1-2 స్పూన్ల నీళ్లు కలుపుకుంటే హెయిర్ జెల్ సిద్ధం అయినట్లే.

విస్తరిస్తున్న దాడులు



- గాజాలోని ఇండోనేషియన్ ఆస్పత్రిపైనా దాడి
- 12మంది మృతి
- అరబ్, ముస్లింలీగ్ మంత్రుల టూర్
- జిన్‌పింగ్, మాక్రాన్ ఫోన్‌కాల్
- 24 గంటల్లో నలుగురు జర్నలిస్టులు, ముగ్గురు మీడియా సిబ్బంది మృతి

గాజా : గాజాలో ఇజ్రాయిల్ దాడులు మరింత విస్తృతమవుతున్నాయి. తాజాగా ఇజ్రాయిల్ బలగాల భీకర దాడులకు మరో ఆస్పత్రి బలైంది. గాజాలోని ఇండోనేషియా ఆస్పత్రిపై దాడి జరిగింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ దాడుల్లో 12మంది మరణించారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. ఆస్పత్రి లోపల ఆశ్రయం పొందినవారు ఆస్పత్రి వదిలి వెళ్లిపోవడానికి ప్రయత్నించగా వారిపై బలగాలు కాల్పులు జరిపాయని, మృతదేహాలన్నీ ఎక్కడికక్కడ నేలపై చెల్లాచెదురుగా పడి వున్నాయని, మృతదేహాలను ఖననం చేసే పరిస్థితి కూడా లేదని ఆ వర్గాలు తెలిపాయి. ఆస్పత్రి చుట్టూ ఇజ్రాయిల్ ట్యాంక్‌లు చుట్టుముట్టాయి. ఆస్పత్రిలో దృశ్యాలు బీభత్సంగా వున్నాయి. ఐసియుల్లోని నవజాత శిశువులను వైద్యం కోసం ఈజిప్ట్‌కు తరలించారు. ఇప్పటివరకు అల్‌షిఫా ఆస్పత్రి నుండి నెలలు నిండకుండా పుట్టిన 31మంది శిశువులను తరలించినట్లు డబ్ల్యుహెచ్‌ఓ తెలిపింది.

మరోవైపు అల్ కువైట్ యుఎన్ స్కూలును కూడా తగలబెట్టేశారు. గాజా ప్రజలు కూడా అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. అక్కడ మృతుల సంఖ్య ఎంతనేది ఇంకా తెలియరాలేదు. ఈ దాడిని ఇండోనేషియా విదేశాంగ మంత్రి రెటినో మార్సుది ఖండించారు. అంతర్జాతీయ మానవతా చట్టాలను ఇది తీవ్రంగా ఉల్లంఘించడమేనన్నారు. అన్ని దేశాలు ముఖ్యంగా ఇజ్రాయిల్‌తో సన్నిహిత సంబంధాలు కలిగిన దేశాలన్నీ తన పలుకుబడిని, సామర్థ్యాలను ఉపయోగించి ఈ దారుణాలను ఆపేలా చూడాలని రెటినో కోరారు.

మరోవైపు అదనపు ప్రాంతాలకు తమ ఆపరేషన్‌ను విస్తరిస్తున్నామని ఇజ్రాయిల్ సైన్యం హెచ్చరించింది. జాబాలియా శరణార్థ శిబిరానికి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అక్కడ నుండి ఖాళీ చేయాలని ఆదేశించింది. ఇదిలావుండగా, ఎర్ర సముద్రంలో ఇజ్రాయిల్‌కు చెందిన సరుకుల రవాణా నౌకను యెమెన్‌లోని హుతీ రెబెల్స్ స్వాధీనం చేసుకున్నారు. అందులోని 25మంది సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారని అధికారులు తెలిపారు. దీంతో ఘర్షణలు ఇతర ప్రాంతాలకూ వ్యాపిస్తాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

అరబ్, ముస్లిం మంత్రుల టూర్

గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని అరబ్, ముస్లిం మంత్రులు సోమవారం పిలుపునిచ్చారు. గాజాలో ఘర్షణలను నివారించేందుకు జరుపుతున్న పర్యటనలో భాగంగా సోమవారం వారు బీజింగ్‌లో పర్యటించారు. గాజాలో మానవతా సంక్షోభం తలెత్తకుండా ప్రపంచ దేశాలు అత్యవసరంగా చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి పేర్కొన్నారు. గాజాలో యుద్ధాన్ని సాధ్యమైనంత త్వరగా ముగించేందుకు గల అవకాశాలపై మంగళవారం మాస్కోలో అరబ్ లీగ్, ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (ఓఐసి) విదేశాంగ మంత్రులు సమావేశం కానున్నారు.

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ సోమవారం గాజాలో పరిస్థితులపై ఫోన్‌లో చర్చించారు. మరింత తీవ్రమైన మానవతా సంక్షోభం పెచ్చరిల్లకుండా నివారించడానికి చర్యలు తీసుకోవడానికి ఇరువురు నేతలు అంగీకరించారు. నవంబరు 20ని ప్రపంచ బాలల దినోత్సవంగా పాటిస్తారు. బాలల హక్కులు, భద్రత, విద్య, ఆరోగ్యం, సంతోషం కోసం అంతర్జాతీయంగా నిర్వహించే ఈ రోజున గాజాలో పరిస్థితి దారుణంగా వుంది. ఇప్పటివరకు 5,500 మంది చిన్నారులు దాడులకు బలయ్యారు. ప్రతి పది నిముషాలకు ఒక చిన్నారి కన్నుమూశాడు.

నలుగురు జర్నలిస్టులు, ముగ్గురు మీడియా సిబ్బంది మృతి

గడచిన 24గంటల్లో ఇజ్రాయిల్ జరిపిన క్రూర మైన దాడుల్లో నలుగురు జర్నలిస్టులు, ముగ్గురు స్థానిక మీడియా సిబ్బంది మరణించారు. ఇప్పటి వరకు ఇజ్రాయిల్ దాడుల్లో దాదాపుగా 40 మంది జర్నలిస్టులు మరణించారు. సెంట్రల్ గాజాలోని అల్ బురీజ్ శరణార్థి శిబిరంపై జరిగిన బాంబు దాడిలో అక్కడ ఆశ్రయం పొందుతున్న సారి మన్సూ ర్, హసౌనెహ్ సలీం మృతి చెందారు. బిబిసికి చెందిన మరో ప్రముఖ పాత్రికేయుడు, పాలస్తీనా రాజకీయ వ్యవహారాల విశ్లేషకుడు ముస్తఫా అల్ సవాఫ్ స్థానిక ఫోటో జర్నలిస్ట్ ముసాబ్ అషౌర్, అల్ అక్సా రేడియోలో పనిచేసే అబ్దుల్‌హమిద్ అవద్, అల్ అక్సా టెలివిజన్ ఛానెల్‌కి చెందిన అమర్ అబు హయ్యా ఈ దాడుల్లో చనిపోయారు.. మృతుల్లో ప్రెస్ హౌస్ డైరెక్టర్ బిలాల్ జదల్లా కూడా ఉన్నారు. గాజా సిటీలోని ఆయన కారుపై బాంబులు వేసినట్లు హమాస్ కమ్యూనికేషన్స్ ఆఫీస్ తెలిపింది. గాజాపై ఇజ్రాయిల్ దాష్టీకాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్న జర్నలిస్టులు తమ వార్తా కవరేజీ సందర్భంగా పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొంది.

బిల్లుల నిలిపివేతకు కారణాలు తెలపండి

- కేరళ గవర్నర్‌కు, కేంద్రానికి సుప్రీం నోటీసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల ఆమోదంలో జాప్యానికి కారణాలు వివరించాలని అత్యున్నత న్యాయస్థానం కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌ను ఆదేశించింది. గవర్నర్ ఉద్దేశపూర్వకంగానే బిల్లులను నిలుపుదల చేస్తున్నారని, త్వరితగతిన ఆమోదించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, ఆయన కార్యాలయంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కేరళ ప్రభుత్వం తరపున మాజీ అటార్నీ జనరల్, సీనియర్ న్యాయవాది కెకె వేణుగోపాల్ వాదనలు వినిపిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 168 ప్రకారం గవర్నర్లు శాసనసభలో భాగమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. కానీ, శాసనసభలో భాగమని గవర్నర్ అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు. అందుకు సంబంధించిన వివరాలను సుప్రీం ధర్మాసనానికి సమర్పించారు. అసెంబ్లీ ఆమోదం తెలిపిన ఎనిమిది బిల్లులను గత 21 నెలలుగా గవర్నర్ ఆమోదించలేదని తెలిపారు. ఆ బిల్లుల్లో మూడు ఆర్డినెన్స్‌లు గవర్నర్ ప్రకటించినవని, అవి ఆ తరువాత శాసనసభ ఆమోదించిన బిల్లులుగా మార్చబడ్డాయని అన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం విచారణకు రావాలని అటార్నీ జనరల్ (ఎజి) ఆర్. వెంకటరమణికి నోటీసులు జారీ చేసింది. లేదంటే సొలిసిటర్ జనరల్ (ఎస్‌జి) తుషార్ మెహతానైనా రావాలంటూ విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది.

'సోమశిల' నుంచి 1800 క్యూసెక్కులు విడుదల

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా సోమశిల జలాశయం నుంచి నీటిని విడుదల చేశారు. ఈ నెల 14న జరిగిన ఐఎబి సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం అనంతసాగరం మండలం, సోమశిల డ్యాం వద్ద 12వ క్లస్టర్ గేటు నుంచి 1800 క్యూసెక్కులు నీటిని పెన్నా డెల్టాకు అధికారులు విడుదల చేశారు. 11 రోజుల పాటు రోజూ 1800 క్యూసెక్కులను విడుదల చేయనున్నట్లు సోమశిల డిఇ ధశరధరామిరెడ్డి తెలిపారు. డిసెంబర్ ఒకటి నుంచి మరో 100 క్యూసెక్కులు పెంచుతామన్నారు. సోమశిల పూర్తి సామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం 29.455 టిఎంసిలు ఉన్నాయి. తాగునీరు ఇతర అవసరాలకు పోను కేవలం ఏడు టిఎంసిలు మాత్రమే విడుదల చేస్తామని, 66 వేల ఎకరాలకు మాత్రమే నీటిని సరఫరా చేస్తామని తొలుత ఐఎబిలో ప్రకటించారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా పలువురు ఎమ్మెల్యేలు, రైతు సంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఈనెల 20 నుంచి 2.20లక్షల ఎకరాలకు నీరిస్తామని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, సెంట్రల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్‌కుమార్‌రెడ్డి, సోమశిల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర ప్రసాద్, జెఇ రామ్మోహన్ రెడ్డి, నిఖిల్ పాల్గొన్నారు.

ఓటమి కనువిప్పు కావాలి!



ఓటమి అనంతరం మహ్మద్ షమీని ఓదార్చుతున్న ప్రధాని నరేంద్ర మోడీ

క్రీడలను, రాజకీయాలతో ముడిపెట్టకూడదు. విజయాన్ని ఏవిధంగా ఆస్వాదిస్తామో.. ఓటమిని కూడా అదేరీతి(స్పోర్టివ్)గా తీసుకోవాలి... అంతేగాని గెలిచినప్పుడు సంబరాలు చేసుకొని.. ఓడినప్పుడు ఆటగాళ్లపై దుమ్మెత్తి పోస్తే ఏం ప్రయోజనం... ఎందుకంటే టీవీ, ప్రసార మాధ్యమం, సోషల్ మీడియాలలో ఫైనల్లో టీమిండియా సునాయాసంగా గెలుస్తుందని ప్రచారాల హోరు మొదలైంది. ఎందుకంటే వరుసగా 10మ్యాచుల్లో నెగ్గిన టీమిండియా టైటిల్‌ను కొట్టడం ఖాయమని కోట్లాది రూపాయల బెట్టింగ్‌లు కట్టిన వారూ ఉన్నారు. కానీ ఫైనల్లో టీమిండియా ఓటమి ఎందరో అభిమానుల గుండెలను కలచివేసింది. ఫైనల్లో టీమిండియా ఓటమితో కోట్లాది రూపాయలు పోగొట్టుకొని తీవ్ర భావోద్వేగానికి గురై గుండె ఆగి చనిపోయారు. మరోవైపు క్రీడలను రాజకీయాలతో ముడిపెట్టడం ఈమధ్యకాలంలో మరీ ఎక్కువైంది. ఈ విష సంస్కృతి సరైంది కాదు. శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లపై గెలిస్తే ఒకలా... ఒక్క పాకిస్తాన్ జట్టుపై గెలిస్తే మరోలా సంబరాలు చేసుకోవడం సరికాదు. పాకిస్తాన్‌పై గెలిస్తే.. ఏకంగా యుద్ధంలో ఆ దేశంపై విజయం సాధించామనే స్థాయిలో సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ధోరణి మారాలి. వీటన్నిటిపై ప్రభుత్వ అజమాయిషీ తప్పనిసరి. క్రీడల్లో ఇతర దేశాల పట్ల సుహృద్భావ, స్నేహపూర్వక ధోరణి ఉండేలా చూడాలి. ఐసిసి వన్డే ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా ఓటమి అందరిలో ఓ కనువిప్పు కావాలని కోరుకుందాం..

బ్యాడ్‌లక్ అంపైర్‌గా కెటిల్‌బరో...



భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన ఫైనల్‌కు ఫీల్డ్ అంపైర్‌గా ఉన్న రిచర్డ్ కెటిల్‌బరో.. టీమిండియాకు బ్యాడ్ లక్ అంపైర్‌గా ఉన్నాడు. ఫైనల్లో అతను బ్యాడ్‌లక్ అంపైర్‌గా ఉండటమే కాదు.. టీమిండియాకు నష్టం చేసేలా ఒక నిర్ణయం కూడా తీసుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రా వేసిన ఇన్నింగ్స్ 28వ ఓవర్ ఐదో బంతిని లబుషేన్ ఫ్లిక్ ఆడబోయాడు. కానీ, బాల్ ప్యాడ్లకు తాకింది. బుమ్రా ఎంతో కాన్ఫిడెంట్‌గా అప్పీల్ చేసినా.. కెటిల్‌బరో దాన్ని నాటౌట్‌గా ప్రకటించాడు. అయినా కూడా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బుమ్రాతో ఏకీభవించి రివ్యూ తీసుకున్నాడు. అందులో అంతా బాగానే ఉన్నా.. బాల్ లెగ్ స్టంప్స్‌కు తాకుతుండటంతో అంపైర్స్ కాల్ కింద థర్డ్ అంపైర్ సైతం దాన్ని నాటౌట్‌గా ప్రకటించాల్సి వచ్చింది. ఒక వేళ అంపైర్ కెటిల్‌బరో అవుట్ ఇచ్చి ఉంటే.. టీమిండియాకు నాలుగో వికెట్ దక్కి ఉండేది. ఆస్ట్రేలియా మరింత ఒత్తిడిలోకి వెళ్లి ఫలితం వేరేలా ఉండేది. కానీ, ఇండియాకు బ్యాడ్ లక్ అంపైర్‌గా పేరుగాంచిన కెటిల్‌బరో ఆదివారం కూడా తన నిర్ణయంతో దాన్ని మరోసారి నిరూపించాడు. ఇప్పుడనే కాదు.. 2014 టి20 వరల్డ్ కప్, 2015 వన్డే వరల్డ్ కప్ సెమీఫైనల్, 2016 టి20 వరల్డ్ కప్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ, 2019 వన్డే వరల్డ్ కప్.. మళ్లీ ఇప్పుడు ఈ వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో కెటిల్‌బరో అంపైర్‌గా ఉండటం టీమిండియాకు అస్సలు కలిసి రాలేదు.

- ప్రజాశక్తి స్పోర్ట్స్ డెస్క్

సూర్యకుమార్ యాదవ్‌కు పగ్గాలు

ఆసీస్‌తో ఐదు టి20లకు జట్టును ప్రకటించిన బిసిసిఐ



ముంబయి: వన్డే ప్రపంచకప్ ముగియడంతో ఆస్ట్రేలియాతో ఐదు టి20ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. నవంబర్ 23నుంచి విశాఖపట్నం వేదికగా ఆసీస్‌తో జరిగే సిరీస్‌కు మిస్టర్ 360 డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. వన్డే ప్రపంచకప్ ముగిసిన తర్వాత రోహిత్, కోహ్లితోపాటు వన్డే ప్రపంచకప్‌లో ఆడిన ఇతర ఆటగాళు విశ్రాంతి కోరుకోవడంతో బిసిసిఐ వారికి ఈ సిరీస్‌నుంచి మినహాయింపునిచ్చింది. వైస్ కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ ఎంపికవ్వగా.. వికెట్ కీపర్ సంజు శాంసన్‌కు మరోసారి టీమిండియా జట్టులో చోటు దక్కలేదు. ఆస్ట్రేలియాతో తలపడే 15మంది ఆటగాళ్ల జాబితాను బిసిసిఐ సోమవారం ప్రకటించింది.

జట్టు: సూర్యకుమార్(కెప్టెన్), గైక్వాడ్(వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్, జితేశ్ శర్మ(వికెట్ కీపర్లు), జైస్వాల్, తిలక్ వర్మ, రింకు సింగ్, సుందర్, అక్షర్ పటేల్, శివమ్ దూబే, బిష్ణోయ్, అర్ష్‌దీప్, ప్రసిధ్ కృష్ణ, ఆవేశ్ ఖాన్, ముఖేశ్ కుమార్.

సిరీస్..

23 : తొలి టి20(విశాఖపట్నం)
25 : రెండో టి20(తిరువనంతపురం)
28 : మూడో టి20(గౌహతి)
డిసెంబర్ 1 : నాల్గో టి20(రాజ్‌కోట్)
డిసెంబర్ 3 : ఐదో టి20(బెంగళూరు)

(అన్ని మ్యాచ్‌లు రాత్రి 7.00గం౹౹ల నుంచి)

మిఛెల్ మార్ష్ అనుచిత ప్రవర్తన



అహ్మదాబాద్: ఆస్ట్రేలియా ఓపెనర్ మిచెల్ మార్ష్ వన్డే ప్రపంచకప్‌పై కాళ్లు పెట్టుకొని సంబరాలు చేసుకున్న ఫొటో సోషల్ మీడియాలో పెను దుమారాన్ని లేపుతోంది. డ్రెస్సింగ్ రూంలో మార్ష్.. ఒక చేతిలో మినీ బీరు సీసాతో పాటు.. ఎదురుగా వరల్డ్ కప్‌ను పెట్టుకొని దానిపై కాళ్లు బారజాపి కూర్చోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. మార్ష్‌కు ఇంతటి అహంకారం పనికిరాదని నెటిజన్లు మండిపడుతున్నారు. ఐసిసి ట్రోఫీకి ఎంతో గౌరవం ఉంటుందని, అలాంటి ట్రోఫీ పట్ల మార్ష్ అమర్యాదకరంగా వ్యవహరించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'నీ చర్య పట్ల సిగ్గుపడుతున్నాం మిచెల్ మార్ష్' అంటూ తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ తన ఇన్ స్టాగ్రామ్‌లో ఈ ఫొటో షేర్ చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68